

Vol. VII

No 1

11th July, 1987.
(Saturday)
20 Ashada, 1909 S.E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

CONTENTS

| | PAGES |
|---|---|
| Oath or Affirmation | .. 1 |
| Condolence Motions : | |
| re: Demise of Sri Charan Singh, former Prime Minister of India. | .. 1 |
| re: Murder of Innocent bus passengers in Punjab by Terrorists | .. 5 |
| re: Severe loss of life due to train accident at Mancherial on 9-7-1987. | .. 6 |
| Point of Order : | |
| re: Cancellation of Orders—Summoning the Session | .. 6 |
| Introduction of New Members of the Council of Ministers | .. 12 |
| Annual Financial Statement (Budget) for 1987-88 Presentation of | .. 17 |

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT LEGISLATIVE ASSEMBLY PRESS, PUBLIC GARDENS, HYDERABAD
1988

# THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

| | |
|---|---|
| Speaker : | .. Sri G. Narayana Rao. |
| Deputy Speaker : | .. Sri A. V. Suryanarayana Raju. |
| Pannel of Chairmen : | .. Sri M. V. Krishna Rao. |
| | .. Sri M. Rajaiah. |
| | .. Sri A. Dharma Rao. |
| | .. Smt. Y. Sita Devi. |
| | .. Sri Md. Rajabali. |
| | .. Sri A. Rama Narayana Reddy. |
| Secretary : | .. Sri E. Sadasiva Reddy. |
| Joint Secretaries : | .. Sri A.V.G. Krishna Murthy. |
| | .. Sri C. Venkatesan. |
| Deputy Secretary : | .. Sri N. Pattabhi Rama Rao. |
| Assistant Secretaries: | .. Sri P. Satyanarayana Sastry. |
| | .. Sri P.V.K.L.N.V. Raghava Sarma. |
| | .. Sri K. R. Gopal. |
| | .. Sri T. Muralidhara Rao. |
| | .. Sri V. V. Bhaskara Rao. |
| | .. Sri S. Suryanarayana Murthy. |
| | .. Sri B. K. Rama Rao. |
| | .. Smt. S.G. Sumitra Bai. |
| | .. Sri A. Iswara Sastry. |
| Chief Reporter : | .. Smt. M. V. S. Jayalakshmi. |

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

First Day of the Eighth Session of
the Andhra Pradesh Legislative Assembly

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Saturday, the 11th July, 1987
The House met at eleven of the Clock

(Mr. Speaker in the Chair)

## OATH OR AFFIRMATION

Mr. Speaker :—Now I call upon the Members who have been newly elected to take their oath or Affirmation.

The following Members were sworn in :

| సభ్యుని పేరు | నియోజకవర్గం పేరు |
| --- | --- |
| శ్రీ ఎమ్. రంగయ్య | (ఆలూరు) |
| శ్రీమతి జి. వరలక్ష్మి | (తాడేపల్లి గూడెం) |

## CONDOLENCE MOTIONS

Re:—Demise of Sri Charan Singh, former Prime Minister of India

మిస్టరు స్పీకర్ :— "రైతుల అభివృద్ధికై నిర్విరామ కృషిచేసిన భారత మాజీ ప్రధాని శ్రీ చరణ్ సింగ్ గారి మృతిపట్ల ఈ సభ తమ తీవ్ర సంతాపాన్ని వెలిబుచ్చుతూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది."

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్. టి. రామారావు) :— అధ్యక్షా, భారతదేశ స్వాతంత్ర్య చరిత్ర ప్రారంభమైనప్పటినుంచి ఇప్పటి వరకు జరిగినటువంటి త్యాగాలు, ఆత్మత్యాగాలు లెక్కలేనివి. ఈ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని

* An Asterisk before the name indicates conformation by the members.

అమరజీవులైనటువంటి మహానుభావులలో శ్రీ చరణ్ సింగ్‌గారు అత్యుత్తమమైన స్థానాన్ని అలంకరించుకొనగలిగారని మనవిచేస్తున్నాను. నేను విస్పష్టంగా వారి పట్ల నాకు ఉన్న భక్తి భావాన్ని తెలియజేస్తూ ఎంతో హృదయపూర్వకమైన, బాధాతప్త హృదయంతో వారికి నివాళులు అర్పిస్తున్నాను. వారిపట్ల నాకు ఉన్నటువంటి గౌరవాన్ని తెలియజేస్తున్నాను. పూజ్య బాపూజీ మనదేశ ప్రగతి పల్లెసీమలలో ఉంది. పల్లెసీమలు దేశానికి పట్టుకొమ్మలు, ఎక్కడైనా అభ్యుదయం జరగాలంటే పట్టణాలు, నగరాలకన్నా ముఖ్యంగా పల్లెసీమలలో జరగాలి, దేశం స్వయంపోషకం కావాలి, పూర్తిగా మనకు కావలసిన అవసరాలను మనం ఉత్పత్తి చేసుకొని, తీర్చి దిద్దుకొని మన దేశాన్ని అభ్యుదయ పథంలో పురోగమింప చేయాలనేటటువంటి నినాదాలకు బద్ధుడై అమరజీవితం నిరాడంబర జీవితతత్వంతో, పూర్తిగా ప్రజా సేవకుడుగా, రైతు జన బాంధవుడుగా, పేదలపట్ల పెన్నిధిగా పథంగా వారి జీవితాన్ని సమాజానికి నివాళిగా సమర్పించారో అందరూ గుర్తించినటువంటి విషయంగా వారిపట్ల నాకు ఉన్నటువంటి భక్తిప్రపత్తులను వ్యక్తం చేస్తున్నాను. ఉత్తరప్రదేశ్‌లో జన్మించి న్యాయవాదిగా అధిక ఆదాయం కలిగిన వృత్తిలో ఉండి కూడా సామాజికపరమైన సంక్షేమం, సామాజికపరమైన న్యాయం అందరికీ అందాలనేటటువంటి దీక్షతో న్యాయాన్ని పరిమితం చేయకుండా పూర్తిగా సమాజానికి దేశవ్యాప్తంగా విస్తరింపజేసినటువంటి మహానుభావుడు, ధన్యజీవుడు ఆయన. అందుకే ఆయన రైతు జనబాంధవుడనిపించుకున్నారు ఉత్తరప్రదేశ్‌లో కాని, హర్యానాలో కాని ఈనాటికి జాట్లు శ్రీ చరణ్ సింగ్‌ను దేవుడుతో సమానంగా కొలుచుకొంటున్నారు. అంటే ఆయన వారి హృదయాలలో చెరగని ముద్ర వేసినటువంటి విధానమేనని, అది వారి అంకితమైనటువంటి సేవా విధానమేనని నేను ఇంకొకసారి స్మరణకు తెచ్చుకొంటున్నాను. ఆయన మహనీయుడు, నిస్వార్థపూరితుడు ఆయన ఇన్ని సంవత్సరాలు రాజకీయాలలో ఉండి ఒక్క పైసా కూడా ముట్టని మహానుభావులు ఎవరైనా ఈ దేశంలో ఉంటే ఆ కొద్దిమందిలో వారు ఒకరని మనవి చేస్తున్నాను. పరిశుద్ధమైన పరిపాలనా విధానం, రాజకీయమైనటువంటి అంకిత భావాన్ని కోరేటటువంటి తెలుగుదేశం పార్టీ పూర్తిగా నిస్వార్థపూరితమైనటువంటి, స్వచ్ఛందపరమైనటువంటి సేవా విధానాన్ని ఎంతో హృదయపూర్వకమైన, అభినందనపరమైనటువంటి స్ఫూర్తితో, తీసుకున్నది, గ్రహించినది. ఈనాడు రాజకీయంలో నీతి కావాలి, దగాకోరు విధానం ఏమీ వుండకూడదు, సమాజానికి అంకితమైనటువంటి, నిజమైన రాజకీయ చైతన్యవంతమైనటువంటి సమాజాన్ని సృష్టించగలిగిందే నిజమైన రాజకీయం అన్న భావనకు మేమందరం రాగలిగామంటే ఇటువంటి కొంతమంది మహానుభావులు దారి చూపించారు కనుకనే. ఆ దారిలో మనమందరం నడవాలి. దేశం అన్నింటికన్నా ముఖ్యమైనది. "జననీ జన్మభూమిశ్చ, స్వర్గాదపి గరీయసి" అన్నట్లుగా మన దేశానికి మనం అంకితం కావాలి, దేశానికన్నా మిన్న అయినది ఈ ప్రపంచంలో ఎక్కడా లేదు; కన్న తల్లికన్నా ఎక్కువైనది అన్న భావంతో మాకు స్ఫూర్తిని, ఆదేశాన్ని

ఇచ్చినటువంటి వ్యక్తి ఆయన. అనుభవశాలిగా, మాజీ ప్రధానమంత్రిగా ఆయనకున్నటువంటి చిత్తశుద్ధిని, శీలాన్ని ముందు గుర్తించి ఆ విధమైనటువంటి అర్హత కల్పించబడింది. చివరవరకు—ఆయన ప్రాణం పోయేవరకు రైతులకోసం, పేద ప్రజలకోసం ఎన్నో ఉద్ధరణ కార్యక్రమాలు చేపట్టాడు, ఆయన గ్రంథాలు రచించారు. ఆ విషయం మీకందరికీ తెలుసు. గ్రామీణ ఆర్థిక సిద్ధాంతపరమైన విధానాలతో కూడినటువంటి వారి విజ్ఞతను రచనలద్వారా ప్రదర్శించారు. అటువంటి మహానుభావుడు, మహనీయుడు, రాజకీయ సృష్టి నీతికి, నిజాయితీకి దర్పణమైనటువంటి వ్యక్తి. తన జీవితాన్ని ఈ రోజున ఒక మంచి అంకితమైనటువంటి విధానానికి ఆయన కర్పూరపు కాళికగా అర్పించగలిగారంటే అంతకుమించి అటువంటి ధన్యజీవులు మరొకరులేరు. తెలుగు దేశం పార్టీ తరఫున వారి కుటుంబానికి మా ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నాను. వారి కుటుంబ సభ్యులందరికీ ఈ విధంగా తీరని నష్టం కలిగింది. కేవలం ఇది వారి కుటుంబ నష్టమే కాకుండా రాజకీయాలకు కూడా కలిగిన నష్టమని మనవిచేస్తున్నాను.
మనం వారి కుటుంబంలోకి చూడబడలేము, వారి మనసులో ఉన్న బాధను తీసివేయ 11-10 a.m.
లేము. నిజమైన రాజకీయాలు, నిస్వార్థమైన, స్వచ్ఛమైన రాజకీయాలు లేకపోతే ప్రజాస్వామ్యానికి అర్థం లేదు. అటువంటి నాయకులు ఉండాలి. అటువంటి నీతి గుండెల్లో ఉండాలి. మనకు ముందు దారి కావాలి. రాజకీయాల్లో దగాకోరుతనం పోవాలి. శ్రీ చరణ్ సింగ్ గారి మరణం పట్ల స్మరణతో కూడిన స్పందనతో మా పార్టీ తరఫున మా సంతాపాన్ని, వారి కుటుంబానికి మా సానుభూతిని తెలుపుతున్నాను. నా అన్నను, నా ఆత్మ బంధువును పోగొట్టుకున్నాననే భావనతో నా వ్యక్తిగత విచారాన్ని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎమ్. బాగారెడ్డి (జహీరాబాద్) :—అధ్యక్షా, స్వర్గీయ చరణ్ సింగ్ గారు ఉత్తర ప్రదేశ్‌లో మంత్రిగా, ముఖ్యమంత్రిగా, కేంద్రంలో మంత్రిగా, ఉప ప్రధానమంత్రిగా, ప్రధాన మంత్రిగా ఎన్నో పదవులు అలంకరించిన వారు. ఒక రైతు కుటుంబంలో పుట్టి ప్రధాన మంత్రిగా ఉన్నా, ఉపప్రధాన మంత్రిగా ఉన్నా, ముఖ్యమంత్రిగా ఉన్నా, మంత్రిగా ఉన్నా 'నేను రైతును' అని మరచిపోకుండా ఉన్న మహనీయుడు ఆయన. రైతు కుటుంబం నుంచి వచ్చి, పెరిగి, పదవుల్లోకి వచ్చినతరువాత రైతు సంక్షేమాన్ని మరిచిపోయే వారు ఉన్నారు. కానీ చరణ్ సింగ్‌గారు అందుకు ఎగ్జంప్షన్. ఇందిరా గాంధీ గారు మెదక్ నుంచి పోటీ చేసినప్పుడు-He was frank and free. ఆయన ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు ఒక మెమోరాండం సమర్పించాము-సంగారెడ్డి నుంచి మెదక్‌కు ట్రాన్స్‌ఫర్ చేయాలని. ఇది కేంద్ర ప్రభుత్వానికి సంబంధించినది కాదు. రాష్ట్ర ప్రభుత్వంతో చెప్పండి-నేను వాగ్దానం చేస్తే నిష్ఫలమైన వాగ్దానంగా ఉంటుంది అని చెప్పారు వారు. నిష్ప్రయోజనమైన వాగ్దానాలు చేసే మనిషి కాదు ఆయన. మనం ఎన్నికల ప్రచారానికి వెళ్ళినప్పుడు అనేక వాగ్దానాలు చేస్తాం కానీ చరణ్ సింగ్ గారు నెరవేర్చగల వాగ్దానాలే చేసే వారనే ప్రతీతి ఉంది. వారు ఏ శాఖ నిర్వహించినా రైతుల సంక్షేమానికి కృషి చేసే వారు.

ఫ్యూటైజర్స్ ధరలు తగ్గించారు. రైతుల శ్రేయస్సు విషయం ఎక్కడ వచ్చినా వారు వుండే వారు. ఈ దేశంలో రైతుల నిజమైన ప్రతినిధి ఎవరైనా ఉంటే అది ఆయనే. ఈ రోజు వారు మాలో లేకపోవడం రైతులకు, రైతు కూలీలకు ఎంతో నష్టదాయకమని మనవిచేస్తున్నాను. వారిమరణంపట్ల మా కాంగ్రెసు పార్టీ తరఫున ప్రగాఢ సంతాపాన్ని, వారి కుటుంబానికి సానుభూతిని తెలుపుతూ, వారి ఆత్మకు శాంతి కలుగజేయాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రికల్) :— అధ్యక్షా, చరణ్ సింగ్ గారు సామాన్య రైతుకుటుంబంలో పుట్టి, స్వాతంత్ర్య సమరంలో పోరాడి, ఎంతో అనుభవం గడించి, ప్రధాన మంత్రిగా కూడా కొంత కాలం ఉన్నారు. భారత దేశంలోని రైతులకు ప్రతినిధిగా ఆయన ఉన్నాడు. ఈనాడు రైతాంగం పట్టపగలే దోపిడీకి గురౌతూ సంక్షోభంలో ఉన్న సమయంలో ఆయన మరణం ఎంతో విచారకరం. దేశం ఒక అనుభవజ్ఞుడైన రాజకీయవేత్తను కోల్పోయినందుకు చరణ్ సింగ్ గారి మరణం పట్ల మా పార్టీ తరఫున సంతాపాన్ని, సానుభూతిని తెలుపుతున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :—అధ్యక్షా, చరణ్ సింగ్ గారు స్వాతంత్ర్య సమరంలో ఎంతో దక్షతతో, దీక్షతో పాల్గొన్నారు. స్వాతంత్ర్య సమరం తరువాత ఉత్తర ప్రదేశ్ రాజకీయాల్లో ప్రధాన పాత్ర నిర్వహించారు. వారు ఏ పదవి అలంకరించినా చిత్తశుద్ధితో, లక్ష్యశుద్ధితో పనిచేసే వారు. వారు స్వాతంత్ర్య సమరయోధుల కోవకు చెందిన మనిషి. వారి రాజకీయ సిద్ధాంతాలతో మాకు అభిప్రాయభేదాలు ఉండవచ్చు. వారు చిత్తశుద్ధితో నిస్వార్థమైన అంకితభావంతో దేశంకోసం పనిచేసిన వారని; అందరూ అంగీకరించవలసిన విషయం అటువంటి మహనీయుడు, భారత దేశ స్వతంత్ర చరిత్రలో తన చెరగని ముద్ర వేసిన మహానుభావుడు చరణ్ సింగ్ గారి మరణం పట్ల భారత కమ్యూనిస్టు పార్టీ తరఫున మా ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలుపుతున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్ రావు (మెట్‌పల్లి) :—అధ్యక్షా, కీర్తిశేషులు చౌదరి చరణ్ సింగ్ గారు స్వాతంత్ర్య సమరయోధులే కాకుండా ఆర్య సమాజ నాయకులు కూడాను. ఈ నాడు చరణ్ సింగ్ గారి మరణం వల్ల భారత దేశ ప్రజలు ఒక మహా వ్యక్తిని కోల్పోయారు. ఆయన జీవితాంతం సంఘటితంగా లేని రైతును సంఘటిత పర్చాలని కృషి చేసిన మహావ్యక్తి. ఏ పార్టీకి చెందిన వారైనా వారి కృషిని అభినందించకుండా ఉండలేరు. సింపుల్ లివింగ్, హై థింకింగ్ అనే దాన్ని ఆయన తన నిత్య జీవితంలో ఆచరణలో పెట్టారు. ఆయన మరణం పట్ల భారతీయ జనతా పార్టీ తరఫున సంతాపాన్ని ప్రకటిస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్) :—అధ్యక్షా, చౌదరి చరణ్ సింగ్ గారు ఒక రైతు కుటుంబంలో పుట్టి, తిరుగులేని రైతు నాయకుడు అయిన వ్యక్తి

స్వాతంత్ర్యసమరంలో కూడా వారు మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ లాంటి పెద్ద పెద్ద నాయకులతో కలిసి పని చేశారు. స్వతంత్రం వచ్చిన తరువాత ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కేంద్ర ప్రభుత్వంలో కూడా ఎంతో ప్రధానమైన పదవులు అలంకరించి చివరికి ఉప ప్రధానిగా, ప్రధానిగా, చిత్తశుద్ధితో పనిచేసిన అటువంటి నాయకుణ్ణి కోల్పోవడం విచారకరమైన విషయం. అటువంటి జాతి రత్నాన్ని కోల్పోయినందుకు, వారి కుటుంబానికి మా పార్టీ తరఫున ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాను.

شری محمد امان اللہ خان :— جناب اسپیکر صاحب مسٹر چرن سنگھ صاحب کا مرنا ایک سانحہ ہے یہ نہ صرف اتر پردیش کے لئے بلکہ سارے ہندوستان کے لئے ایک عظیم المیہ ہے۔ ہندوستان کے سارے کسانوں کیلئے وہ نمائندگی کرتے تھے۔ شری چرن سنگھ صاحب ایک کسان گھرانہ میں پیدا ہوئے تھے ہندوستان آزاد ہونے کے بعد شری چرن سنگھ صاحب کئی بڑے بڑے عہدوں پر فائض تھے۔ اور ہندوستان کے وزیر اعظم بننے کے بعد بھی غریب کسانوں کے تعلق سے بڑی ہمدردانہ رویہ رکھتے تھے۔ ہماری پارٹی مجلس اتحادالمسلمین بھی انکے سوگواروں کے ساتھ شریک ہیں۔

శ్రీ ఎం. ఓంకార్ (నరసంపేట్) :—అధ్యక్షా, మాజీ ప్రధానమంత్రి శ్రీ చరణ్ సింగ్ గారు ప్రముఖ స్వాతంత్ర్య యోధుడు, జాతీయవాది. రైతాంగ సమస్యల పట్ల ఆశక్తి కల్గినవారు. ఉత్తరప్రదేశ్ లో, భారత దేశంలో బాగా పాతుకుపోయిన రాజకీయ నాయకులు. ఇటువంటి వారు పోవడం మన దేశానికి చాలా నష్టం. వారి మృతిపట్ల మా ఎం.సి.పి.ఐ పార్టీ తరఫున ప్రగాఢ సంతాపాన్ని వారి కుటుంబానికి తెలుపుతున్నాను.

మిష్టర్ స్పీకర్ :— మన దేశంలో చరణ్ సింగు గారు రైతుల సమస్యల గురించి యెంతో శ్రమించినారు. దేశ స్వాతంత్ర్యం కోసం కృషి చేయడమే కాకుండా గ్రామాలలో నిజమైన స్వాతంత్ర్యం చేకూరాలంటే ఆ నాడు ఉన్న జమీందారీ విధానాన్ని రూపుమాపాలని తీవ్రంగా పని చేసినారు. భూసంస్కరణలు వస్తేనే కాని గ్రామీణ వ్యవస్థ బాగుపడదని నమ్మి భూసంస్కరణలకై ఉద్యమాన్ని నిర్వహించినారు. వాటిపై గ్రంథాలను కూడా వ్రాసినారు. వారి మరణం దేశానికి తీరని నష్టం. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూ రెండు నిముషములు మౌనం పాటిద్దాము.

(సభవారు లేచి రెండు నిముషములు మౌనం పాటించిరి)

re: Murder of innocent bus passengers in Punjab by Terrorists.

Mr. Speaker:—This House expresses its deep sense of sorrow in the death of many innocent bus passengers in Punjab who were brutally killed by the Terrorists and vehemently condemns this henious

crime perpetuated on the general public by the misguided and in-human Trrerorists, who have no place or sympathy in our democratic system. As a mark of respect, let us observe two minutes silence.

(The Members then stood in silence for two minutes)

Re : Severe loss of Life due to Train accident at Mancherial on 9-7-1987.

Mr. Speaker:—This House expresses its deep sense of sorrow at the serious loss of life due to rail accident at Mancherial on the morning of 9th July, 1987 and expresses its deep felt sympathy with the Members o the bereaved families. As a mark of respect, let us observe two minutes silence.

(The Members then stood in silence for two minutes)

## POINT OF ORDER

re : Cancellation of orders-Summoning the Session

Sri Ch. Vidyasagar Rao :—Sir, on the advice of the Council of Ministers, through the Chief Minister, the Governor was pleased to summon this session to-day from 8-30 a.m. onwards. Subsequently again it was cancelled, probably with the advice of the Council of Ministers through the Chief Minister, the cancellation orders were issued and the House was resummoned from 11--00 a.m. అస్పష్టమైనవి, ఇవి అన్నీ ఉన్నాయి. ఒకసారి యీ సభ సమావేశం అయి స్పీకర్ గారు అడ్జర్న్ చేసిన తర్వాత గవర్నరుకు దీనిని ప్రొరోగ్ చేసే అధికారం ఉంది. తర్వాత అసెంబ్లీ సమావేశం కావడానికి సమన్స్ యిష్యూ చేసే అధికారం కూడా ఉంది. కాని ఒకసారి సమన్స్ ఇష్యూ చేసిన తర్వాత సభ సమావేశం కాకుండా ఆ సమన్స్ రద్దుచేసి మరల సమన్స్ యిష్యూ చేయడం కౌలు మరియు షక్ధర్ వారి ప్రకారం కూడా యిది సరియైనవి కాదు. రెండు మూడు నెలల్లో తిరిగి వెంటనే సమన్ చేయాలని గవర్నరుకు ఆలోచన వచ్చినప్పుడు ఈ విధమైన కేన్సిలేషన్ ఉపయోగించుకోవచ్చును. కాని కేవలం రాష్ట్ర మంత్రివర్గం విస్తరణ జరిపి వారి ప్రమాణ స్వీకారం కొరకు కొన్ని గంటల కొరకు యీ విధంగా చేయడం సరియైన పద్ధతి కాదు. దీనికి క్లారిఫికేషన్ కావాలి.

Sri D.K. Samarasimha Reddy (Gadwal):— Sir, I fully endorse views expressed by my friend. If you just persue article 174 (1) of the Constitution, it will make the things abundantly clear. Nowhere under that clause (1) of 174. it empowers the Governor to cancel the summons. As my friend expressed, it is purely the authority of the Hon'ble Speaker. Once the summon has been issued, it comes within

the purview of the Hon'ble Speaker. Then, keeping the Speaker aside and cancelling the summon, amount to serious erosion of Constitutional provision. About the expansion of the Ministry of course it is purely their affair. Once the matter of summoning the House takes place, then the Governor exercises powers under article 174 (1). Here, once again resummoning under that provision is totally illegal and unconstitutional that too, on the same day, just with a few hours of gap. We have examined the nature of things, as well as the conventions and there has been no authority on this subject. I would request the Hon'ble Speaker to give a Ruling on this subject as to whether they empower it or not.

రెవెన్యూ శాఖమంత్రి (శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి):-- గౌరవనీయులైన విద్యాసాగర్ రావు గారు చెప్పినట్లు ఏ పరిస్థితిలో కూడా యీ సమావేశాన్ని ఆపడం లేదు. గవర్నరుగారి యిన్‌స్ట్రక్షన్స్ ప్రకారం సమన్స్ యిష్యూ చేయడం జరిగింది. ఉదయం 8-30 గంటలకు సమావేశం కావలసింది ఉదయం 11-00 గంటలకు సమావేశం కావాలని రివైజ్డ్ సమన్స్ యిష్యూ చేసినారు. దానిని పోస్ట్‌పోన్ చేయడం లేదు. కేన్సిల్ చేయడంలేదు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:-- కేన్సిల్ చేసినారుకదా?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి:- మనము 8-30 గంటలకు సమావేశం 11-30 a.
కావలసింది 11-00 గంటలకు రివైజ్డ్ సమన్స్ ప్రకారం సమావేశం అవుతున్నాము. చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సమన్సు జారీ చేసి తరువాత కాన్సిల్ చేసి వెళ్ళిపోయినటువంటి ప్రెసిడెంటు ఉంది. ఈ రోజు మీటింగు టైము మారింది, మీటింగు జరుగుతున్నది. అనుకోకుండా ముఖ్యమంత్రిగారు ఒక నిర్ణయము లీడరు ఆఫ్ ది హౌస్‌గా పార్టీ అధినేతగా, తీసుకున్నారు. సమావేశానికి ముందే తీసుకున్నారు. సమావేశము వాయిదా పడలేదు, క్రొత్తగా 15 మంది మంత్రులను తీసుకుంటున్నారు కాబట్టి వారు ఎల్లుండి నుంచి సభలో వారు ఆన్సరు చేయడానికి సిద్ధంగా ఉండాలి అనే ఉద్దేశ్యంతో, వారు ఎల్లుండికి తయారు కావాలనే ఉద్దేశ్యంతో యీ సమావేశము 11 గంటలకు వాయిదా వేయబడినది. అంతే గాని సభను కించపరచాలని గాని, అవమానపరచాలని గాని ముఖ్యమంత్రి గారికి గాని, ప్రభుత్వానికి గాని లేదని మనవిచేస్తున్నాను. ఆలస్యము అయిన దాని గురించి అన్యథా భావించవద్దని, ఈ సభను కొనసాగించాలని కోరుతున్నాను. కొత్తగా మంత్రులైన వారిని ముఖ్యమంత్రిగారు యిప్పుడు మీకు ఇంట్రడ్యూస్ చేస్తారు. ఆ తరువాత మహేంద్రనాథ్ గారు బడ్జెట్ ప్రజెంట్ చేస్తారు. పాయింటు ఆఫ్ ఆర్డరు బడ్జెట్ ముందు తీసుకుని రావడం అనేది సాంప్రదాయం కాదు. అటువంటి ప్రెసిడెన్సు, కన్‌విన్షను లేదు. చెన్నారెడ్డిగారు టైములో సమన్లు జారీ చేసిన తరువాత దానికి భిన్నంగా కేన్సిల్ చేసిన సందర్భము ఉంది.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :— అసెంబ్లీ, ప్రోరోగేషను గురించి మాట్లాడలేదు 174 (1) ఆర్టికల్ ప్రకారం కేన్సిలేషను చేసే పవరు గవర్నరు గారికి లేదు. కాని సభ ఎడ్జర్న్ అయిన తరువాత ప్రోరోగేషను చేసే పవరు గవర్నరుగారికి ఉంటుంది. అటువంటప్పుడు గవర్నరుగారు దేనిని ఆధారంగా చేసుకుని గవర్నరుగారు సభను కేన్సిల్ చేశారు? స్పీకరుగారి యొక్క అధికారాన్ని పూర్తిగా ఓవరు రూల్ చేసి రాజ్యాంగ బద్ధంగా క్లామ్ తెస్తున్నారు. దీని మీద స్పీకరుగారు స్పష్టమైన రూలింగు యిచ్చి ముందుకు పోవాలని కోరుతున్నాను.

Sri D. K. Samarasimha Reddy:—Sir, the Hon'ble Minister is speaking contrary to the papers furnished to us. Sir, It is specifically mentioned and I will read it out: "The Governor do hereby cancel the summons dt. 1st July, 1987 summoning the Andhra Pradesh Legislative Assembly to meet for its 8th Session at 8-30 a. m. on Saturday, the 11th July, 1987 in the Assembly Hall, Public Gardens." This is what the first paragraph reads. The specific word 'cancel' has been used. The action of the Governor is only the action of the Council of Ministers. The Governor has done whatever the Council of Ministers has decided. Therefore the responsibility rests with the Council of Ministers. You have advised the Governor wrongly to do this so, the responsibility definitely lies on you and you have to answer. ఏక్చ్యువల్‌గా 11–00 గంటలకు పోస్టుపోను చేయడానికి— 8–30 గంటలకు సమను చేయడానికి కేబినెట్ డెసిషను ఉందో రికార్డ్సు తెప్పించిచూడండి. whether the Cabinet has decided to call the meeting at 11.0' Clock. It cannot be the decision of a single person. It is a collective decision and the entire Cabinet is responsible for this. They cannot reduce the entire House to a mockery.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా, విషయం చాలా చిన్నదిగా కనిపించినప్పటికి - గౌరవనీయులైన శ్రీ నిచామత్ రెడ్డిగారు చెప్పినట్లు యిదివరకు కేన్సిల్ చేసినట్లు, సాంప్రదాయాలు ఉన్నాయన్నారు. మనం ఆ ప్రెసిడెంటు జోలికి పోకుండా అసెంబ్లీ సమన్ చేసిన తరువాత కేన్సిల్ చేయడం అనేది ఎవరి ఎడ్వైజ్ తీసుకుని చేశారు? ముందు 8-30 గంటలకు సమావేశమని సమన్ చేశారు. ఆ తరువాత మినిష్టర్సు ప్రమాణ స్వీకారోత్సవం ఉందని సమయం కావలసి ఉండి మీరు టైమును పోస్టుపోను చేశారు. ఒకసారి అసెంబ్లీని సమను చేసిన తరువాత అధ్యక్షుల వారి సలహా లేకుండా, వారి అనుమతి తీసుకోనక్కర లేకుండా అధ్యక్షుల వారి ప్రమేయం లేకుండా కౌన్సిల్ ఆఫ్ మినిష్టర్సు అడ్వైజ్ మీద ఆధారపడి గవర్నరుగారు రీసమను చేయడం అనేది ఎంతవరకు సబబు? ఈ విధంగా చేసి సభను కించపరచడమనేది ప్రభుత్వమునకు గాని, ముఖ్యమంత్రి గారికి గాని ఉచితమా? గవర్నరు ద్వారా సమను చేయించిన తరువాత మరల

గవర్నరుగారి చేత రద్దు చేయించే ఈ కఠినమైన కార్యక్రమం చేపట్టడమనేది సాంప్రదాయమా? సాంప్రదాయానికి భంగం జరుగుతున్నది. దీని వెనుక అసంప్రదాయం ప్రవేశ పెట్టడమనేది ఉచితం కాదు. నేను ప్రాప్రైటీ గురించి మాట్లాడుతున్నాను. ఇది ఇంప్రోపరు. ఇది ఇల్లీగల్ కాకపోవచ్చు. ఈ విధంగా అసంప్రదాయపు పద్ధతులు ప్రవేశపెట్టడం మంచిది కాదు. ప్రజాస్వామ్య వ్యవస్థలో స్పీకరు గారికి తెలియకుండా ఈ విధంగా చేయడం అనేది సముచితమైనది కాదు. ఇది అనుచితమైన పద్ధతి అని మనవి చేస్తున్నాను.

శ్రీ యస్. రాఘవరెడ్డి: — శాసన సభ ప్రజాస్వామ్యంలో ఇది ఒక గౌరవనీయమైన సంస్థ. రాష్ట్రములో యిది ఉన్నతమైన బాడీ. దీని గురించి టెక్నికాలిటీస్ విషయంలో సభలో సభ్యులు ప్రశ్నించారు. యిదివరకు సాంప్రదాయం ఉన్నదని మాత్రము చెబుతున్నారు. మీరు చెడు సాంప్రదాయాలు ఆదర్శంగా తీసుకుని చేస్తున్నారా? మంచి సాంప్రదాయాలు సృష్టించడానికి ప్రయత్నించాలి. సభను ఈ విధంగా పోస్టుపోను చేయడం అనేది సరియైన పద్ధతి కాదు. మంచి సాంప్రదాయం నెలకొల్పడం మంచి పద్ధతి. పోస్టుపోను చేయడం అనే విషయం గురించి విచారించవలసిందే. ఇట్లాంటి సాంప్రదాయాలు [illegible] చేయకూడదని అధికార పక్షాన్ని కోరుతున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి :— ప్రభుత్వానికి శాసనసభ ఉన్నతమైనదని నేను వేరే చెప్పనక్కరలేదు. శాసన సభను వారి యిష్టము వచ్చినట్లు వాడుకునే పరిస్థితికి దిగజారడం అనేది ఎంతవరకు సముచితము? గవర్నరుగారు సమను చేసిన తరువాత మరల కొన్ని గంటల కోసము వాయిదా వేస్తూ మరల ఉత్తర్వులు వేయడం అనేది చూస్తే మనం డెమొక్రసీని ఎంతవరకు అమలులో పెడుతున్నాము, ఎంతవరకు గౌరవిస్తున్నామనే విషయం ఉత్పన్నమవుతుంది. ఇది ఉచితమా అనేది సమస్య. ముందు ముందు యిట్లాంటివి జరుగకుండా ప్రభుత్వము వ్యవహరించితే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ యం. ఓంకార్ :— దీనిని సాధారణమైన విషయంగా చూడడానికి వీలు లేదు. ప్రోరోగేషను చేసిన తరువాత హౌస్‌ను గవర్నరు సమను చేసిన తరువాత — ఆ తరువాత హక్కు స్పీకరుకు ఉంటుంది. స్పీకరుగా తనకున్న అధికారాన్ని ఉపయోగించుకునేటట్లు చూడాలి..... మరల గవర్నరు గారు మధ్యన జోక్యము చేసుకోవడమనేది ఒక విధంగా లెజిస్లేచర్ మీద ఎగ్జిక్యూటివ్ ఆధిపత్యము వహించడమే అవుతుంది. కనుక ఇది ఖండించతగిన విషయంగా మా పార్టీ వైపు నుండి మా అభిప్రాయాన్ని వ్యక్తము చేస్తున్నాను.

شری محمد امان اللہ خان :— جناب اسپیکر صاحب یہ قانونی بحث ہے ایک 11-40 a.m.
مرتبہ گورنر اسمبلی طلب کرنے کے بعد اس کو کینسل نہیں کرسکتے ۔ جو حقوق دستور ہند میں دئیے گئے ہیں اس پر عمل کرنا چاہیئے لیکن ہمارے چیف صاحب منسٹری میں توسیع کرنے کے لئے اسمبلی میٹنگ کے وقت کو بدل دیا ۔ اسمبلی کی میٹنگ اب صرف طلب کرنے کا اختیار اسپیکر کو ہی حاصل ہے ۔ ابھی ہمارے معزز

منسٹر مسٹر نلاپاریڈی سرینیواسلو ریڈی صاحب نے کہا کہ ایسا ھی ایک مرتبہ ڈاکٹر چنا ریڈی صاحب کے دورے حکومت میں ھوا تھا - اس وقت میں ایوان میں موجود تھا - لیکن تلگو دیشم حکومت کو کانگریس حکومت غلطیاں کرنے کی وجہہ سے اقتدار آپ کو حاصل ھوا - اگر آپ اس غلط روایت کو اپنائینگے تو پھر آندھرا پردیش کی عوام آپ کو ٹھکرا دیگی - تلگو دیشم حکومت نے یہ غلطی کی ھے - لہذا اسکی غلطی کی معافی چیف منسٹر صاحب کو مانگنی چاھئیے -

శ్రీ ఎం. బాగారెడ్డి :—అధ్యక్షా, ప్రభుత్వము మూడు అంగాలుగా వుంటుంది. లెజిస్లేచర్, అడ్మినిస్ట్రేషన్, జుడిషియరీ అని మూడు అంగాలుగా వున్నాయి. ఈ మూడు అంగాలలో, లెజిస్లేచర్ యొక్క సూపర్ మసీ అన్ క్వెశ్చనబుల్ అని మనవి చేస్తున్నాను. ఏది జరిగినా మరల ఇక్కడ క్యాబినెట్ అనుమతి తీసుకోవలసి వుంటుంది గవర్నరుగారు ఒకసారి 8-30 గంటలకని చెప్పి, తరువాత 11 గంటలను మార్చవలసిన అవసరం ఏమి వచ్చింది? గవర్నరు గారు ఏమి చేసినా కూడా, క్యాబినెట్ మీటింగులో తీసుకున్న నిర్ణయం ప్రకారం వారు చేయవలసి వుంటుంది. పత్రికలలో చదివింది ఏమంటే క్యాబినెట్ మీటింగ్ జరగలేదని. అయితే క్యాబినెట్ మీటింగు జరిగిందా లేదా ప్రభుత్వానికి తెలియాలి. మినిష్టర్లు రాలేదు. మీటింగు జరుగకుండా, క్యాబినెట్ సలహా లేకుండా గవర్నరుగారు ఈ స్టెప్ ఎందుకు తీసుకున్నారో అర్థం కావడం లేదు. మన ప్రిసిడెన్స్‌ని బిల్డప్ చేసి, సూపర్ మసీ ఆఫ్ లెజిస్లేచర్‌ను కాపాడాలంటే తమరి వర్షన్ ప్రకారం జరుగవలసి వుంది. ఇష్టము వచ్చినట్లు ఇష్టము వచ్చిన తీరుగా మార్చడం మంచి పద్ధతి కాదు.

Mr. Speaker:—In this case, the point is very simple. Please read once again Art. 174: "The Governor shall from time to time summon the House or each House of the Legislature of the State to meet at such time and place is he thinks fit." It is from time to time and at such time and place fixed by the Governor. Now, the point raised by you is that once the Governor summons the House, it is only the Speaker who has to adjourn the House. Unless the Assembly is summoned, the Speaker does not get the powers to adjourn the House or call it again. In this csse, what happened is that the Hon'ble Governor summoned the House at 8-30 a. m. on 11th July, With my consent and knowledge the House was again summoned at 11 O' clock. Previously also, when Sri K. C. Abraham was the Governor, such a notification was issued. For the benefit of the House, I will read it out : "In exercise of the powers conferred under clause (1) of Art. 174 of the Constitution of India, I, K. C. Abraham, do hereby cancel the summons summoning the Andhra Pradesh Legislative Assembly to meet for its 8th session at 11-00 a. m. on Monday. the 16th February in the....... I do, however, in exercise of the powers conferred by clause (1) of Art. 174 of the Constitution of India hereby summon the Andhra Pradesh

Legislative Assembly to meet for its 8th session at 4-00 p. m...."
We have the conventions.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :—అధ్యక్షా, "మా అనుమతితో గవర్నరు గారు తిరిగి సమన్స్ పంపించారు." అని మాకు రూలింగ్ యివ్వాలి. అసెంబ్లీని ఒకసారి సమన్ చేసిన తరువాత, అసెంబ్లీ మీట్ అయ్యే అవకాశము కలుగనీయ లేదు. ఒకసారి మీట్ అయితే గవర్నర్ పవర్ అయిపోయినట్లే. మరల అడ్జర్న్ చేసిన తరువాతనే గవర్నరుకు సమన్ చేసే అధికారం వుంది. ఆర్టికల్ 174 లో కాన్సిలేషన్ అనేది లేదు.

Mr. Speaker:—I will give my ruling. Unless the Assembly is in Session, the Speaker does not get the power to adjourn the House. Till that time, the Governor has to do the job.

Ch. Vidyasagar Rao:—Where is the provision? There should be some authority.

Mr. Speaker:–It is very clear. Unless the House is summoned and the House sits, I do not get any powers. In this case what happened is, the House was summoned at 8–30 a. m. and the Governor wanted to change it to 11 0' clock. The file was routed through me. It is not has if it was done without my consent. I consented to it and the Governor was pleased to summon at 11 0' clock. Change of time and place is within the powers of the Governor and she can do it from time to time as she thinks fit. Cancellation is not extraordinary or against the Constitution. It is perfectly within the rights of the Governor. She has summoned the House at 11 0' clock. This is my ruling. No further discussion on that.

శ్రీ ఎం. బాగారెడ్డి:—తమరు రూలింగ్ యిచ్చారు. మేము ఒప్పుకుంటున్నాము. ఇంతకు ముందున్న ఎగ్జాంపుల్ కోట్ చేశారు. ముందు ఇష్యూచేసిన సమన్స్‌ను మార్చాలంటే, తిరిగి క్యాబినేట్ మీట్ అయి, ఆవిధంగా నిర్ణయం తీసుకోవాలి. క్యాబినేట్ మీట్ అవకుండానే ఇపుడు కొత్త సమన్స్ ఇష్యూచేశారు. ఎప్పుడు క్యాబినేట్ మీట్ అయిందో తెలపాలని కోరుతున్నాను.

Mr. Speaker:–This is all for the acadamicians to discuss. Once the Governor has cancelled it under the powers vested in Art. 174 (1), we cannot go beyond that and discuss.

Sri D. K. Samarasimha Reddy:—Has the Governor got powers under Art. 174 (1) of the Constitution to cancel the summons? Does plain reading of the Constitution say that the Governor has powers to cancel the summons? Once the Governor issues summons, the Governor becomes functions officio. If re-summons are to be

issued, the Cabinet has to intimate it to the Governor. Has it been done in this case.

Mr. Speaker:—Then what do you mean by 'summon from time to time and at such time and place'? Anyway, I don't want to enter into a discussion. That is my ruling.

(Interruptions)

(Sri Ch. Vidyasagar Rao rose to speak.)

Do you expect me to give another ruling after hearing you?

Sri Ch. Vidhyasagar Rao :— Sir, according to Kaul and Shakdor, the regulation of the time for sitting of the house and its adjournment. calling of sitting after adjournment and the fixing of the time of commencement of the sitting being all parts of the same process, the Speaker is the person who is the ultimate authority to take a decision and make a recommendation to the President. మొదట సమన్ అయిన తరువాత కూర్చోలేదు. కాబట్టి తమరు పవర్స్ లేవని చెప్పడం సమంజసం కాదని.....

Mr. Speaker :— I have given my consent in this case.

Sri Ch. Vidhyasagar Rao :— It can not be a mutal adjustment. It should be in accordance with the provisions of the Constitution and there is no precedent.

Mr. Speaker :— If you want I will quote another ruling.

Sri Ch. Vidhyasagar Rao :— I want a comprehensive ruling,

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల రెడ్డి :- రూలింగు ఇచ్చేసిన దానిమీద మళ్లీ ఫరదర్ రూలింగు ఎందుకు? మినిష్టర్సుని ఇప్పుడు ఇంటర్ డ్యూస్ చేస్తున్నారు. Introduction of New Members of the Council of Minis'ers.

శ్రీ ఎన్. టి. రామారావు :—అధ్యక్షా, తమ ద్వారా గౌరవనీయమైన
l.m. సభకు మా పార్టీ తరఫున నా తరఫున కూడా గౌరవనీయమైనటువంటి మాకు ఉన్న అభిప్రాయాన్ని ప్రతిపత్తులని భక్తి భావాన్ని కూడా తమ ద్వారా వ్యక్తం చేస్తున్నాను. ఏదైనా, సమావేశము జరపబోతున్నాము, క్రొత్తగా మంత్రివర్గములో చేర్చబడినటువంటి వారిని అందరిని కూడా సభకు పరిచయము చేయడం — ఎందుకంటే రేపు వారు ఏ ప్రశ్నలు అడిగినా వారి డిపార్టుమెంటు ద్వారా చెప్పబోయే వారు వారు; ప్రజాస్వామ్యంలో ఉన్నటువంటి సమస్యలను అర్థము చేసుకోవలసిన వారు అనేటటువంటి సద్భావముతో ఈనాడు ఈ కార్యక్రమం చేయడం జరిగింది. ఏదైనా సరే సభ జరుగుతూ ఉండగా సభ మధ్యకాలంలో మార్పులు చేర్పులు ఉండకూడదు అనేటటువంటిది నా దృఢమైన

విశ్వాసం, నమ్మకం. కాబట్టి ప్రత్యేకంగా సభ ప్రారంభానికి ముందుగానే ఈ ప్రజా ప్రతినిధులను ప్రజాసభకు పరిచయము చేయాలి అనేటటువంటి భావముతో ఈ కార్యక్రమాన్ని మరి....

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి (మలక్ పేట్) :—ఈ సబ్జెక్టు అయిపోయిందా ?

Mr. Speaker :—I have given the ruling. No further discussion will be allowed on the subject. He is annoncing the names of the Ministers.

శ్రీ ఎన్. టి. రామారావు :—కాబట్టి ఇప్పుడు గౌరవనీయమైనటువంటి మంత్రిమండలి సభ్యులను అందరిని కూడా గౌరవనీయమైన సభకు నేను పరిచయము చేస్తున్నాను.

శ్రీ పి. రామచంద్రారెడ్డి (సంగారెడ్డి) :—అధ్యక్షా, ఈ రాష్ట్రములో కొత్త మంత్రులు ప్రమాణస్వీకారం చేసేపుడు సభ్యులకు ఆహ్వానాలు ఇచ్చే సాంప్రదాయం ఉంది. ఇప్పుడు ఆ సాంప్రదాయాన్ని మానుకున్నారా ?

శ్రీ ఎన్. టి. రామారావు :—గౌరవనీయమైన సభ్యులకు అందరికి ఆహ్వానం పంపించడం అయినదని మరొకసారి నా భక్తి విధేయతలు వ్యక్తం చేస్తున్నాను.

Sri P. Ramachandra Reddy :—I swear and say I did not receive any invitation either at my Hyderabad address or at the district address. There was no telephone call also. The Chief Minister has made a wrong statement. Let him correct it.

Mr. Speaker :—The Hon'ble Chief Minister has said that invitations were sent. He did not say who has received it and who has not received it.

Sri N. T. Rama Rao :—I will look into it. I am very sorry. With all regards, I have sent invitations.

శ్రీ కె. బాపిరాజు (కైకలూరు) :—అధ్యక్షా, ఇప్పుడు పెద్దలు అందరు ఇంతమంది మాట్లాడిన తరువాత ప్రత్యేకంగా దానిని తిరగతోడాలనే ఉద్దేశం నాకు లేదు. విత్తు ముందా చెట్టు ముందా అంటే ఎవరూ చెప్పలేరు. ఇది లేకపోతే అది లేదు, అది లేక పోతే ఇది లేదు. కాబట్టి భవిష్యత్తులో అయినా ముఖ్యమంత్రిగారు ఈ విధంగా తొందరపాటు పడకుండా ఉంటారు అంటే సరిపోతుంది.

మిస్టర్ స్పీకర్ :—తొందరపాటు ఏమీ లేదు.

శ్రీ కె. బాపిరాజు :—అది ఏమిటి సర్ ఆలాగ కాపాడేస్తున్నారు ?

శ్రీ ఎ. నరేంద్ర (హిమాయత్ నగర్) :—క్లారిఫికేషన్ కావాలి. అందరికి ఇన్విటేషనులు పంపామని ముఖ్యమంత్రిగారు అన్నారు. ఎవరికి

అందలేదు. అందినా 8 గంటలకు అంటే పది గంటలకు అందుతూ ఉంది; రజబ్ అలి గారి లాంటి పెద్దలకు. మీరేమీ దొంగతనము చేయడానికి పోవడంలేదు, డిశాయిటీ చేయడానికి పోవడంలేదు. దీనికి ఇంత రహస్యం ఎందుకు ? ఇది ఎక్కడి సాంప్రదాయం ? ఇది అన్‌డిమోక్రటిక్ సాంప్రదాయం.

మిస్టర్ స్పీకర్ :—చేరకుండా ఉంటే నేను పరిశీలిస్తాను అని ముఖ్యమంత్రి గారు చెప్పారు.

శ్రీ ఎన్. టి. రామారావు :—నేను పరిశీలిస్తాను అని చెప్పాను. ఒకవేళ గౌరవనీయ సభ్యులు రాకపోయి ఉండవచ్చు అనే నమ్మకంతోనే ఇప్పుడు గౌరవనీయమైన సభకు పరిచయం చేయడం నా విధి అని భావించి ఈనాడు పరిచయము చేస్తున్నాను.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి :—కొత్త మంత్రులను సభకు పరిచయము చేసే సాంప్రదాయము ఇదివరకు లేదు.

మిస్టర్ స్పీకర్ :— పేర్లు చదువుతున్నారు.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :—అసంబ్లీ జరిగేపుడు స్వేరింగు ఇన్ అయితే వెంటనే అసంబ్లీలో పరిచయం చేయాలి. పిడతల రంగారెడ్డి గారు ఎక్స్ స్పీకర్ ఇప్పుడు కోరారు. కాదంటారా ? ఇదివరకు ప్రిసిడెంటులు ఉన్నాయి.

శ్రీ ఎన్. టి. రామారావు :—ఈ నాడు కొత్త మంత్రివర్గ సభ్యులుగా ప్రమాణం చేసినటువంటి గౌరవనీయ సభ్యులను తమ ద్వారా సభకు పరిచయము చేస్తున్నాను. శ్రీ బి. వి. మోహన్ రెడ్డి గారు, శ్రీగాలి ముద్దు కృష్ణమనాయుడు గారు, డాక్టరు కోడెల శివప్రసాదు గారు, గౌరవ శ్రీ శివారెడ్డి గారు, గౌరవ డా. వెంకటేశ్వరరావుగారు, గౌరవ శ్రీ రాజారెడ్డిగారు, గౌరవ శ్రీపుష్పరాజు గారు, గౌరవ శ్రీ రామచంద్రరాజుగారు, గౌరవ శ్రీ డా. అల్లాడి రాజకుమార్ గారు, గౌరవ శ్రీ ఆర్. సత్యనారాయణగారు, గౌరవ శ్రీ సింహాద్రి సత్యనారాయణగారు, డిప్యూటీ మినిష్టర్లు, శ్రీ దామోదరరెడ్డిగారు, శ్రీగోపాల కృష్ణగారు, శ్రీ రామచంద్రయ్య గారు, శ్రీ దాడి వీరభద్రరావుగారు—వీరిని క్రొత్తగా మంత్రివర్గ సభ్యులుగా చేర్చుకోవడం జరిగిందని తమద్వారా సభకు పరిచయము చేస్తున్నాను. (పరిచయము చేశారు) ప్రజాస్వామ్యంలో ప్రజా హితవు కోసము నిర్దేశించబడినటువంటి మంత్రి మండలి సభ్యులుగా వారి పోర్టుఫోలియోలు దాచవలసిన అవసరం అంతకంటే లేదు. దయచేసి తమరు చెప్పమంటే చెబుతాను. శ్రీ బి. వి. మోహన్‌రెడ్డిగారు, మున్సిపల్ ఎడ్మినిస్ట్రే షను, మున్సిపల్ కార్పొరేషన్ అర్బన్ డెవలప్‌మెంటు. గాలి ముద్దు కృష్ణమ నాయుడు ఫారెస్టు.

| | |
|---|---|
| Sri Ramachandra Raju | Small Scale Industries, Cottage and village Industries, Self-Employment Scheme, LIDCAP, Handlooms. Textiles and Sericulture. |
| Sri Alladi Raj Kumar | Minister for Tourism. |
| Sri R. Satyanarayana | Animal Husbandry, including Dairy Development and fisheries. |
| Sri Simhadri Satyanarayana | Minister for Endowments. |

దేశం మొత్తంలో మన రాష్ట్రంలోనే ఒక విప్లవాత్మకమైన, నూతనమైన విధానం అనుసరించడం జరిగింది. అదేమంటే ముఖ్యమంత్రి క్రింద పనిచేస్తూ ఉండడానికి డిప్యూటీ మినిష్టర్లను నియమించడం జరిగింది. మొదటిగా రాష్ట్రంలోని ఉద్యోగుల కష్ట నష్టాలు, వారి సాధక బాధకాలు తెలుసుకొని పని చేయడానికి వీలుగా శ్రీ దామోదర రెడ్డి గారిని సర్వీసెస్‌కు డిప్యూటీ మినిష్టరుగా వేసుకోవడం జరిగింది. అట్లాగే పేద ప్రజానీకానికి ఎంతో సేవ చేస్తూ 80 లక్షల నుంచి కోటి రేషన్ కార్డులు పంచి 2 రూపాయలు కిలో బియ్యం చొప్పున అందిస్తున్నపుడు ఆ విధానాన్ని పర్యవేక్షణ చేయడానికి సమర్థుడైన, దక్షతగల విద్యావంతుడైన వ్యక్తి కావాలి కాబట్టి దాని కొరకు శ్రీ ఎం. గోపాలకృష్ణ గారిని, డిప్యూటీ మినిష్టరుగా ముఖ్యమంత్రిగారి క్రింద తీసుకోవడం జరిగింది. తరువాత భారత రాజ్యాంగం నిర్దేశించిన విధంగా 20 పాయింటు ఫార్ములాను సమర్థవంతంగా అమలు పరచడం భారత ప్రభుత్వం విధానం కాబట్టి దానిని శ్రద్ధతో చూడవలసిన ధర్మంగా భావించి దానికొరకు ప్రత్యేకమైన డిప్యూటీ మినిష్టరు పదవిని ఏర్పాటుచేసి అందులో శ్రీ సి. రామచంద్రయ్య గారిని వేసుకోవడం జరిగింది. అట్లాగే రాష్ట్రంలో ప్రభుత్వ విధానాలను ప్రజలకు తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉంది కాబట్టి ప్రజలతో ప్రభుత్వానికి అనువైన సంబంధాలు ఉండాలి కాబట్టి దానికొరకు ప్రత్యేకమైన శ్రద్ధతీసుకోవడానికి గాను, ప్రభుత్వ విధానాలను ప్రజలకు అందించడానికి గాను శ్రీ దాడి వీరభద్రరావు గారిని డిప్యూటీ మినిష్టర్ ఫర్ ఇన్ఫరమేషన్‌గా తీసుకోవడం జరిగింది.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :--మంత్రులుగా తీసి వేసిన వారి పేర్లు యీ సభకు అందించాలి.

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్ (చంద్రాయణగుట్ట) :—నాది ఒక పాయింటు ఆఫ్ ఆర్డర్ సర్. ముఖ్యమంత్రిగారు తమ మంత్రివర్గంలోకి ముస్లింలకు సంబంధించిన వారిని ఎవరినీ తీసుకోలేదు.

శ్రీ ఎన్. టి. రామారావు :—ఫరూఖ్ గారు యిప్పటికి మినిష్టరుగా ఉన్నారు కదా.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎం. బాగారెడ్డి :—శాసన సభ్యుల సౌకర్యము కొరకు మిగతా మంత్రుల పోర్టుఫోలియోలను కూడా ముఖ్యమంత్రి గారు చెప్పాలని కోరుతున్నాను.

Sri N. T. Rama Rao :— Myself — General Administration Services, Law and Order, S. C. S. T. Cell, Elections, Minorities Commission, Planning including Bureau of Economics and Statistics, Urban Ceilings and Accommodation, Large and Medium Industries, Information and Public Relations, Food and Civil supplies.

| | |
|---|---|
| Sri Nallapureddi Srinivasul Reddy | Land Revenue' Land Reforms, Registration and Stamps. Zagir Administration. Debt Settlement Board, Survey and Settlement Estate Abolition. Welfare of Freedom Fighters, Administration of Chief Minister's Relief Fund, Rehabilitation including Relief to distress due to natural calamities. |
| Sri P. Mahendranath | Finance, Small Savings and State Lotteries. |
| Sri K. Jana Reddy | Roads and Buildings. |
| Sri Karanam Ramachandra Rao | Panchayat Raj. National Rural Employment Programme, Rural water Supply. |
| Smt. Prathibha Bharathi | Women and Child Welfare. |
| Sri Vasantha Nageswara Rao | Agriculture including Horticulture, Rural Indebtedness, Marketing, Ware Housing, Rural Development and Legislative affairs. |
| Sri K. E. Krishna Murthy | Major and Medium Irrigation, Flood Control and Drainage and Command Area Development. |
| Sri Ethiraja Rao | Co-operation. |
| Sri Ashoka Gajapathi Raju | Excise. |
| Sri Mudragada Padmanabham | Transport. |
| Sri B. V. Mohan Reddy | Municipal Administration including Municipal Corporations, Urban Development Authorities. |
| Sri D. Satyanarayana | Technical Education and I. T. Is. |
| Sri Farook | Sugar Industry, Wakfs and Urdu Academy. |
| Sri Indra Reddy | Education and Public Libraries. |

| | |
|---|---|
| Sri G. Rama Rao | Scheduled Tribes Welfare including Scheduled Tribes Finance Corporation and Girijan Co-operative Finance Corporation. |
| Sri Rajesham Gowd | Weaker Sections and Housing. |
| Sri Kala Venkata Rao | Commercial taxes. |
| Sri H. B. Narse Gowd | Law, Courts, Societies Registration Act and others, Mines and Geology. |
| Sri M. Narsimhulu | S. C. Welfare, Provision of House sites to Weaker Sections, Andhra Pradesh S. C. Finance Corporation. |
| Sri T. Nageswara Rao | Minor Irrigation including Ground Water and A. P. State irrigation Development Corporation. |

## ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1987–88

Mr. Speaker :— The Minister for Finance will now present the Budget.

ఆర్థిక మంత్రి (శ్రీ పి. మహేంద్రనాథ్) :— అధ్యక్షా మహాశయా, 1987–88 సంవత్సరపు రాష్ట్ర బడ్జెట్‌ను సభ వారికి సమర్పిస్తున్నాను.

1987 మార్చిలో కొద్ది రోజుల పాటు జరిగిన ఈ సభా సమావేశాల్లో— 1987 సెప్టెంబర్ నెలాఖరు వరకూ ఆరు మాసాల అవసరమైన ఖర్చుకు ఆమోదాన్ని కోరుతూ— 'వోట్ ఆన్ ఎకౌంట్' బడ్జెట్ నేను సమర్పించిన విషయం గౌరవనీయులైన సభ్యులకు గుర్తుండే వుంటుంది. ఈ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజాస్వామిక, సామ్యవాద దృక్పథం గురించీ, దీన ప్రజలు, సమాజంలోని బలహీన, బడుగు వర్గాలూ, ముఖ్యంగా—ఎన్నో దశాబ్దాలుగా జరుగుతున్న ప్రణాళికాభివృద్ధి ఫలితాలను నోచుకోని షెడ్యూల్డు జాతులు, షెడ్యూల్డు కులాలు, వెనుకబడిన తరగతుల ఆర్థికాభ్యుదయానికీ, సంక్షేమానికీ ఈ ప్రభుత్వం కంకణం కట్టుకున్న తీరు గురించి ఆ సందర్భంలో మీకు వివరించాను. ఈ వర్గాల ప్రజలకు శాశ్వత ప్రాతిపదికపై సాంఘిక, ఆర్థిక స్వాతంత్ర్యం సమకూర్చడానికీ, ఆర్థికంగా వారు స్వశక్తిపై నిలబడగలిగే విధంగా చెయ్యడానికి గాను-మన అభివృద్ధి కార్యకలాపాలన్నిటినీ వారి కనుకూలంగా మలచాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని ప్రతిఫలించే విధంగా–1987–88 వార్షిక ప్రణాళికగాని, రానున్న సంవత్సరాల ప్రణాళికలు గాని రూపొందించాలన్న కృత నిశ్చయాన్ని కూడా నేనా సందర్భంలో సూచించాను. ఈ ప్రభుత్వ ప్రధాన సిద్ధాంతాల స్థూల స్వభావం గురించి, అధిక ప్రాధాన్యతా రంగాల గురించి. బడ్జెట్‌లో పొందుపరిచిన వివిధ కార్యక్రమాల గురించీ కూడా నేనప్పుడు ప్రస్తావించాను.

వరుసగా మూడేళ్ళ తీవ్ర అనావృష్టి, అతి తీవ్రమైన వరదలు—వీటితో 1986–87 సంవత్సరం ప్రతికూల పరిస్థితుల అసాధారణ సమ్మేళనంగా పరిణమించింది. ప్రభుత్వం సకాలంలో అందించిన సహాయ సహకారాలతో—మన రైతులూ, వ్యవసాయకార్మికులూ ధైర్యంతో, విశ్వాసంతో ఈ సంక్షోభాన్ని అధిగమించగలిగారు. ఈ రెండు ప్రకృతి వైపరీత్యాల వల్లా, ఆర్థిక వ్యవస్థపై ఎంతో వత్తిడి ఏర్పడింది, ప్రభుత్వ ధనం ఎంతగానో ఖర్చయింది. వ్యవసాయోత్పత్తి బాగా దెబ్బతింది. నైరుతి ఋతుపవనాలు అనుకూలించకపోవటం వల్లా, అతి విపరీతంగా వచ్చిన గోదావరి వరదలు విస్తృతంగా పంట పొలాలు పాడు చెయ్యటం వల్లా 1986–87 ఖరీఫ్ పంటలు బాగా దెబ్బతిన్నాయి. 1985–86 ఖరీఫ్ కాలంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి 73.63 లక్షల టన్నులు కాగా, 1986–87 ఖరీఫ్‌లో ఈ దిగుబడి 57.55 లక్షల టన్నులకు తగ్గిపోయింది. ఈశాన్య ఋతుపవనాలు అనుకూలించకపోవటం వల్ల కూడా—చిన్న తరహా నీటి వనర్ల కింద వేసిన మెట్ట పంటలూ మాగాణి పంటలూ దెబ్బతిన్నాయి. 1985–86 రబీ కాలంలో బియ్యం ఉత్పత్తి 19 లక్షల టన్నులు కాగా, 1986–87 రబీ కాలంలో ఈ ఉత్పత్తి 20 లక్షల టన్నులుంటుందని అంచనా వేశారు. అయితే, ఇతర రబీ ఆహార ధాన్యాల దిగుబడి 1985–86లో 11 లక్షల టన్నులు కాగా, 1986–87లో 8.5 లక్షల టన్నులకు తగ్గిపోయింది. కృష్ణా–గోదావరి డెల్టాలో పెద్ద ఎత్తున రెండవ పంటలు వేసిన ఫలితంగా రబీ బియ్యం ఉత్పత్తి పెరిగింది. సేద్యపు నీటి వనర్లకు ఎంతో నష్టం జరిగినప్పటికీ, దీన్ని సాధించటం జరిగింది. డెల్టా ప్రాంతంలో మొదటి పంటలో చాలామటుకు–సకాలంలో తీసుకున్న పునరుద్ధరణ చర్యల వల్ల కాపాడటం జరిగింది. అందుబాటులో వున్న నీటితో సాధ్యమైనంత ఎక్కువ భూమిని సాగుచెయ్యటానికుద్దేశించిన నీటి నిర్వహణ విధానం వల్ల–ఎక్కువ మేర రెండో పంట వెయ్యటానికి వీలయింది.

పెద్ద రైతులు, చిన్న రైతులు అన్న వ్యత్యాసం లేకుండా, నష్టపోయిన రైతులందరికీ, ఎరువులు, విత్తనాలు మొదలైన వాటిని పెద్ద ఎత్తున సరఫరా చేయటం జరిగింది. మామూలు కేంద్ర విధానం ప్రకారం 25 నుంచి 33 1/3 శాతం సబ్సిడీ ఇవ్వాల్సి వుండగా–ఈ రైతుల ఎరువులు, విత్తనాలు మొదలైనవి 50 శాతం సబ్సిడీపై సరఫరా చేశాం; ఇందుకు 25 కోట్ల రూపాయలు ఖర్చయింది. దెబ్బతిన్న ప్రాంతాల్లో—రెండో పంట ద్వారా అధిక దిగుబడి సాధించడానికి ఈ విధానం ఎంతగానో తోడ్పడింది.

అనావృష్టి పీడిత ప్రాంతాల్లోనూ తీసుకున్న సహాయ, పునరావాస కార్యక్రమాల గురించి సంగ్రహంగా వివరిస్తాను. రక్షణ, సహాయ పునరావాస కార్యక్రమాలకూ, వరదలవల్ల పాడయిన సేద్యపు నీటి వనర్లూ, రోడ్లూ, ఇతర ఆస్తుల మరమ్మతులూ పునరుద్ధరణ పనుల కోసం–1200 ల 28 కోట్ల రూపాయల మేరకు సహాయం చెయ్యవలసిందిగా కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి మేమొక విజ్ఞప్తి పత్రం సమర్పించాం. అయితే కేంద్ర ప్రభుత్వం 182 కోట్ల 87 లక్షల రూపాయల ఖర్చును మాత్రమే

ఆమోదించింది. అంతేకాకుండ ఇది ఊహించని అపారమైన స్పష్టంగా పరిగణించి, పూర్తి సహాయం చెయ్యవలసిందిగా కేంద్రానికి పదేపదే విజ్ఞప్తులు చేసినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. 1987 జూన్ 30 వరకూ—రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాలకై 171 కోట్లా 77 లక్షల రూపాయలు విడుదల చేసింది. కేంద్రం ఆమోదించిన ఖర్చు 132 కోట్లా 37 లక్షల రూపాయలు మాత్రమే అయినప్పటికీ, గడచిన ఆర్థిక సంవత్సరాంతం వరకూ 132 కోట్లా 65 లక్షల రూపాయల ఖర్చు జరిగింది; ఇదికాక 39 కోట్లా 12 లక్షల రూపాయల ఖర్చుగల పథకాలు కొనసాగుచుండెను. కేంద్ర ప్రభుత్వం—ఈ పథకాలు పూర్తి కావడానికిగల గడువును 1987 జూన్ నెలాఖరు వరకూ పొడిగించింది. వివిధ సహాయ, పునరావాస కార్యక్రమాలకయ్యే మొత్తం ఖర్చు, విడుదల చేసిన నిధులకు సరిపడా వుండగలదని భావిస్తున్నాం.

గత సంవత్సరపు అనావృష్టి వల్ల—14 జిల్లాల్లో 567 మండలాలు దెబ్బ తిన్నాయి. ఈ ప్రాంతాల్లో సహాయ కార్యక్రమాలూ, ఉపాధి కల్పనా కార్యక్రమాలూ అమలు పర్చడానికి 350 కోట్లా 65 లక్షల రూపాయల మేరకు సహాయం చెయ్యవలసిందని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాం. అయితే—1986 అక్టోబరు నుంచి 1987 మార్చి వరకూ 23 కోట్లా 19 లక్షల రూపాయలూ, 1987-88లో మొదటి మూడు మాసాలకూ 25 కోట్లా 19 లక్షల రూపాయల ఖర్చునూ కేంద్రం ఆమోదించింది. కాని—అనావృష్టి తీవ్రతను దృష్టిలో వుంచుకుని, రాష్ట్ర ప్రభుత్వం ఈ పరిమితికి మించి వివిధ సహాయ కార్యక్రమాలు చేపట్టింది. 1987 మార్చి నెలాఖరుకు 35 కోట్లా 9 లక్షల రూపాయలు ఖర్చయినాయి; సహాయ కార్యక్రమాలు కొనసాగుచుండెను. మంచినీటి సరఫరా; బాధితులకు సహాయం; ప్రత్యేక పోషకాహార కార్యక్రమాలకుగాను—27 కోట్లా 20 లక్షల రూపాయల అదనపు సహాయం మంజూరు చేయవలసిందని—కేంద్ర ప్రభుత్వానికి సమర్పించిన అనుబంధ విజ్ఞాపన పత్రంలో కోరడం జరిగింది; కాని కేంద్రం ఇందుకు సమ్మతించలేదు.

ఏడాది వెంట ఏడాది వరుసగా ఏర్పడిన అనావృష్టి పరిస్థితులవల్ల రాష్ట్రంలోని జల విద్యుత్కేంద్రాల జలాశయాల్లో నీరు తగ్గిపోయి విద్యుత్సరఫరా క్షీణించిపోయింది. దీని వల్ల గత రెండు మాసాల్లో సరఫరా సవ్యంగా లేక, పరిశ్రమల్లో—ముఖ్యంగా—వెయ్యి కిలోవాట్లు గాని అంతకెక్కువగాని విద్యుచ్ఛక్తి వాడుకునే పెద్ద పరిశ్రమల్లో ఉత్పత్తికి తాత్కాలికమైన అంతరాయం ఏర్పడింది. విద్యుచ్ఛక్తి కోత—సాధ్యమైనంత తక్కువ మేరకు, తక్కువకాలం వుండేట్లు చూడటానికి ప్రయత్నం జరిగింది. విద్యుచ్ఛక్తి సరఫరా కొంత మెరుగుపడగానే, 1987 జూన్ 7వ తేదీనుంచి విద్యుచ్ఛక్తి కోతను పాక్షికంగా సడలించటం జరిగింది. అనావృష్టివల్ల ఏర్పడిన తీవ్రమైన మంచినీటి సమస్యను పరిష్కరించడానికి గత సంవత్సరం ప్రభుత్వం చేపట్టిన ఉద్యమం గురించి గౌరవనీయులైన సభ్యులకు తెలుసు. గ్రామీణ నీటిసరఫరా కార్యక్రమాలకు కేంద్రం అనుమతించిన 2 కోట్లా 45 లక్షల రూపాయలకు అదనంగా—ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి మూడు

మానాల్లోనూ, రాష్ట్ర ప్రభుత్వం 7 కోట్లా 50 లక్షల రూపాయలు విడుదల చేసింది. అనావృష్టి వల్ల దెబ్బతిన్న జిల్లాల్లోని మునిసిపాలిటీలకు 2 కోట్ల రూపాయలు విడుదల చేశాం. 1987 వేసవిలో జంటనగరాల్లో మంచినీటి సరఫరా పరిస్థితి ఆందోళనకరంగా పరిణమించే ప్రమాదాన్ని నివారించటానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంది. మంచి నీటి సరఫరాను క్రమబద్ధం చెయ్యటమే కాకుండా, బోరింగు బావుల త్రవ్వకం ద్వారానూ, అవసరమైన ప్రాంతాల్లో మొబైల్ టాంకర్లు, ఒకే చోట నిలిపివుంచే టాంకర్ల ద్వారానూ నీటి సరఫరా మెరుగుపర్చటం జరిగింది. రైళ్ళద్వారా నీరు తెప్పించడం కూడా జరిగింది.

నగరానికి 60 మిలియన్ గాలన్ల నీరు అదనంగా సరఫరా చెయ్యటానికి గాను—మంజీరా నీటి సరఫరా పథకం మూడవ దశను మంజూరు చెయ్యటం జరిగింది. 250 కోట్ల రూపాయలు ఖర్చుకాగల సమగ్ర నీటి సరఫరా, మురుగు నీటి పారుదల పథకాన్ని-ప్రపంచ బ్యాంకు సహాయం నిమిత్తం—కేంద్ర ప్రభుత్వానికి సమర్పించిన దరిమిలా—ప్రపంచ బ్యాంకు బృందం ఇటీవల రాష్ట్రానికి వచ్చి ప్రభుత్వంతో చర్చలు జరిపింది. ఈ సహాయం త్వరలో లభించగలదని ఆశిస్తున్నాం.

హైదరాబాద్ నగరంలో మంచినీటి సమస్య శాశ్వత పరిష్కారం గురించి సమర్పించిన నివేదికనూ, ఈ విషయంలో జరిగిన చర్యలనూ ఈ సందర్భంగా గౌరవనీయులయిన సభ్యుల దృష్టికి తీసుకురాదలిచాను. గౌరవనీయులయిన సభ్యుల అభిప్రాయాలు కూడా పరిగణించిన అనంతరం—హైదరాబాద్ నగరానికి దీర్ఘకాల ప్రాతిపదికపై—ఎక్కడ్నించి నీరు తీసుకురావాలన్న విషయంలో త్వరలోనే నిర్ణయం తీసుకోవాలని సంకల్పించాం. రాష్ట్రంలోని గ్రామాలన్నిటికీ కూడా శాశ్వత మంచినీటి వసర్ల ఏర్పాటుఅవసరం. 1983—89 నాటికి ఈ సమస్య వున్న గ్రామాలన్నిటికీ మంచినీటి వసర్లు కల్పించాలన్న నిర్ణయానికి ప్రభుత్వం కట్టుబడివుంది. ఈ లక్ష్య సాధనకుగాను —30 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది; 1986—87 లో కేటాయించిన 17 కోట్ల రూపాయల కంటే ఇది 75 శాతానికిపైగా ఎక్కువ. ఈ ఏడాది 3,880 గ్రామాలకు మంచినీటి వసర్లు ఏర్పాటు చేయాలని సంకల్పించాం.

## 1987—88 వార్షిక ప్రణాళిక

మొదట అనుకున్న బడ్జెట్ అంచనా 12 వందల 10 కోట్ల రూపాయలు కాగా, సవరించిన అంచనాల ప్రకారం 1986—87 వార్షిక ప్రణాళికా పెట్టుబడి 13 వందల 28 కోట్ల రూపాయలకు పెరిగిన విషయం గౌరవనీయులయిన సభ్యులకు తెలుసు. 1987—88 వార్షిక ప్రణాళికకు నేను సమర్పించిన 'వోట్ ఆన్ ఎకౌంట్' బడ్జెట్‌లో 15 వందల 39 కోట్లా 96 లక్షల రూపాయల పెట్టుబడిని ప్రతిపాదించాను. దీన్నిప్పుడు కొద్దిగా సవరించి, పెట్టుబడిని 15 వందల 40 కోట్లా 28 లక్షల రూపాయలకు పెంచుతున్నాం. వివిధ రంగాల కేటాయింపుల్లో మార్పేమీ ఉండదు. కొన్ని కేంద్ర సహాయ పథకాల

పెట్టుబడిలో స్వల్పమైన మార్పులు చేసినందువల్లా, ఒక పథకానికి కొత్తగా కేటాయింపు జరిపినందువల్లా—వోట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్‌లో నేను చేసిన ప్రతిపాదనలకూ ఇప్పటి ప్రతిపాదనలకూ స్వల్పమైన వ్యత్యాసం ఏర్పడింది. నేనింతకు ముందు ప్రస్తావించినట్టుగా—వివిధ రంగాల ప్రాధాన్యతా విషయంలో గణనీయమైన మార్పులు తెచ్చే విధంగా వోట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్‌లో వార్షిక ప్రణాళికను రూపొందించటం జరిగింది. రాష్ట్ర శీఘ్ర ఆర్థిక ప్రగతి కోసం—మౌలిక ఆర్థిక సదుపాయాల సత్వరాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యమిస్తున్నాం. రాష్ట్ర వ్యవసాయిక, పారిశ్రామిక ప్రగతికి సేద్యపు నీరు, విద్యుచ్ఛక్తి సరఫరాలను పెంపొందించటం ఎంతో అవసరం. అందువల్ల కేటాయింపును తగినంతగా పెంచుతూ ఈ రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వటం జరిగింది. సమాజంలోని బీద, దళిత, బలహీన వర్గాల ప్రజలు—ముఖ్యంగా—షెడ్యూల్డు జాతులు; షెడ్యూల్డు కులాలు, వెనుకబడిన తరగతులవారి సంక్షేమాన్ని, ఆర్థికాభ్యుదయాన్ని సత్వరంగా సాధించాలన్న ఈ ప్రభుత్వ దృఢ సంకల్పానికి అనుగుణంగా — సాంఘిక సంక్షేమ రంగానికి కూడా ఇదే విధమైన ప్రాధాన్యమివ్వటం జరిగింది. సేద్యపు నీటి రంగానికి 5 వందల 12 కోట్లా 60 లక్షల రూపాయలూ, విద్యుచ్ఛక్తి రంగానికి 2 వందల 65 కోట్లా 85 లక్షల రూపాయలూ కేటాయించాం. అదే విధంగా, సాంఘిక సంక్షేమ రంగపు అనగా షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతులు, వెనుకబడిన తరగతుల వారికి కేటాయింపు 128 కోట్లా 65 లక్షల రూపాయలకు పెంచడం జరిగింది. 'ఆర్థిక ధోరణుల పరిశీలన — రాష్ట్ర ప్రణాళిక' పేరుతో గౌరవనీయులైన సభ్యులకు విడిగా అందజేసిన పుస్తకంలో — ఈ ప్రణాళిక గురించి ప్రణాళికా కార్యక్రమాల గురించి వివరించటం జరిగింది. అందువల్ల మరింత ప్రధానమైన రంగాల గురించి నేనీ ప్రసంగంలో క్లుప్తంగా తెలియచేస్తాను.

## వ్యవసాయం—తత్సంబంధ సర్వీసులు

గ్రామీణ ప్రాంతాల్లో సహకార సంస్థల సభ్యులకు — ఒకేచోట — వారికవసరమైన సమగ్ర సేవా సదుపాయాలు కల్పించాలన్న దృష్టితో — ప్రస్తుత సహకార పరపతి వ్యవస్థను పునర్వ్యవస్థీకరించడానికిగాను — 1964 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ సహకార సంస్థల చట్టాన్ని సవరించటం జరిగింది. సవరించిన పథకం ప్రకారం — ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు స్వల్పకాలిక, మధ్యకాలిక రుణాలివ్వటమే కాకుండా, దీర్ఘకాలిక రుణాలూ మార్కెటింగ్ సౌకర్యాలూ కూడా సమకూరుస్తాయి. స్వల్పకాలిక, దీర్ఘకాలిక సహకార పరపతి సంస్థల పునర్వ్యవస్థీకరణ పూర్తయింది. సహకార సంఘాల్లో దొంగ సభ్యత్వాన్ని తొలగించటానికిగాను — ప్రప్రథమంగా — సభ్యులందరికీ ఫోటో గుర్తింపు కార్డు లివ్వటం జరిగింది. సహకార సంస్థల నుంచి — అనర్హులైన సభ్యులందర్నీ తొలగించటానికి ఈ పద్ధతి వీలు కలిగిస్తుంది.

రాష్ట్రంలో ఇటీవలి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఎన్నికలు ముత్తంమీద ప్రశాంతంగా జరిగినందుకు నేను సంతోషిస్తున్నాను. ప్రజాస్వామిక విధానాలపైనా, ప్రజల కోసం, నిజంగా ప్రజల యాజమాన్యంలో వారే నిర్వహించే సంస్థల ఏర్పాటు పట్ల మాకు గల దృఢ విశ్వాసాన్ని ఈ ఎన్నికలు ప్రతిఫలిస్తాయి.

పదే పదే సంభవిస్తున్న ప్రకృతి వైపరీత్యాల కారణంగా — రాష్ట్రంలోని సహకార వ్యవసాయ పరపతి సంఘాల్లో వసూలు కావలసిన ఋణాల బకాయీలు పేరుకుపోవటంవల్ల — వ్యవసాయోత్పత్తికవసరమైన కొత్త ఋణాలు మంజూరు చెయ్యటం కష్టమౌతోంది; వివిధ సహాయ కార్యక్రమాల కోసం ఋణాలు సమకూర్చే అర్హత సహకార పరపతి సంస్థలకు తగ్గుతోంది. సహకార వ్యవసాయ పరపతి సంఘాల సభ్యుల ఇబ్బందులు తగ్గించే ఉద్దేశ్యంతో — ప్రస్తుత ఋణాలు చెల్లించవలసిన తేదీనగాని, అంతకు ముందుగాని బాకీ చెల్లించే వారికి ప్రభుత్వం వడ్డీపై రిబేట్ మంజూరు చేసింది; అందుగ్గాను 6.5 శాతం వరకూ వడ్డీపై సబ్సిడీ ఇస్తారు; అంతేకాకుండా—1986 జూన్ 30 తేదీ వరకూ బాకీవున్న అసలు మొత్తాన్ని—1987 జూన్ 30 తేదీన గాని, అంతకు ముందుగాని పూర్తిగా చెల్లించిన పక్షంలో—వడ్డీ, అపరాధ వడ్డీలు మాఫీ చెయ్యటం జరిగింది.

వోట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్ సమర్పించే సందర్భంలో నేను ప్రస్తావించినట్టుగా—గ్రామీణ ప్రాంతాల్లో తరతరాలుగా వుంటున్న అసమానతలు తొలగించటానికీ, దోపిడీని అరికట్టడానికీ ప్రభుత్వం వివిధ చర్యలు తీసుకుంటుంది. వ్యవసాయ కార్మిక కుటుంబాలన్నిటికీ వారి జీవనానికవసరమైన కనీస వేతనాలు లభింపజేసే కృషిలో భాగంగా—ప్రస్తుతం అతి బీదగా, అతి నికృష్టంగా వున్న వారి జీవన స్థితిగతులను మెరుగుపర్చే ఉద్దేశ్యంతో—1987-88లో, వ్యవసాయ కార్మికుల వేతనాల రేట్లనూ, వాటిని అమలుపర్చే విధానాలనూ సమీక్షించడం; కౌలుదార్లకు రక్షణ, భద్రత కల్పించడం; వ్యవసాయ భూములపై గరిష్ఠ పరిమితులను పటిష్టంగా అమలు పర్చడం—వీటిలో కొన్ని చర్యలు. గ్రామీణ ప్రాంతాల్లో ఉత్పాదక శక్తులను పెంపొందించి, గ్రామంలో, వ్యవసాయంలో—శ్రామిక వర్గానికి చెందిన స్త్రీ, పురుషులను ప్రధాన ఉత్పాధక శక్తిగా రూపొందించే విధంగా—పాత కాలపు అసమాన వ్యవస్థలను, భూమి యాజమాన్యాన్నీ, సాంఘిక సంబంధాలనూ పరివర్తింపజేసే మార్గంలో ముందడుగు వెయ్యడానికి మాకీ చర్యలు ఉపకరిస్తాయి.

గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయేతర రంగాల్లో కూడా—ఉత్పాదనలోనూ, ఆదాయ పంపిణీ విధానాల్లోనూ వున్న అసమానతలు తొలగించటానికి మేము జరుపుతున్న నిర్విరామ కృషిలో భాగంగా—వేలాది సముద్ర జాలరి కుటుంబాల సంక్షేమానికుద్దేశించిన సమగ్ర పథకాన్ని గట్టిగా అమలు పర్చడం జరుగుతుంది; ఇదే విధంగా—తరతరాలుగా గొర్రెలు, ఇతర పశువుల పెంపకం జీవనాధారంగాగల వారి సమగ్రాభివృద్ధికి కూడా సహాయం లభిస్తుంది.

## సేద్యపు నీరు

రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి, ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలు, అనావృష్టి పీడిత ప్రాంతాల అభివృద్ధికి గాను, నిశ్చితమైన సేద్యపు నీటి సరఫరాకున్న ప్రాధాన్యం దృష్ట్యా-భారీ సేద్యపు నీటి ప్రాజెక్టుల పెట్టుబడి బాగా పెంచాలని సంకల్పించాం. గుర్తించిన భారీ ప్రాజెక్టులకవసరమైన వనరులపై వున్న అవరోధాలు తొలగించడం ద్వారా ప్రాజెక్టు నిర్మాణం అతి సత్వరంగా సాగే విధంగా ఈ పథకాలకు నూతన ప్రాముఖ్యాన్నిస్తున్నాం. ఈ ప్రాముఖ్యం వల్ల-తెలుగుగంగ; శ్రీశైలం ఎడమ గట్టు కాలువ; జూరాల; తుంగభద్ర ప్రాజెక్టు ఎగువ కాలువ రెండవదశ; మొదలైన భారీ ప్రాజెక్టుల ఫలితాలు రానున్న సంవత్సరాల్లో ప్రజలకు లభించి, వారి ఆశలు తీర్చగలవని ఆశిస్తున్నాం. కె. సి. కాలువ ఆయకట్టుకు నీటి సరఫరా స్థిరపర్చేందుకుగాను-శ్రీశైలం నుంచి కృష్ణా నదీ జలాల సరఫరా-రాయలసీమ ప్రజల జీవితంలో-ఈ సంవత్సరపు అత్యంత ప్రాముఖ్యం గల సంఘటనగా నిలిచిపోగలదు. దీనితో, రాయలసీమ ప్రజలు కన్న కలలు నిజమౌతాయి. మిట్టకండాల డీప్‌కట్ పని పూర్తిచేసి, నిప్పులవాగులోకి కృష్ణా నీరు వదలటంతో-కె.సి. కాలువ ఆయకట్టులో సుమారు 2 లక్షల 20 వేల ఎకరాలకు స్థిరమైన నీటి సరఫరా లభిస్తుంది. రైతులకు నికరమైన దిగుబడులు లభిస్తాయి.

భారీ, మధ్యతరహా సేద్యపు నీటి ప్రాజెక్టులకు 1986-87లో-282 కోట్లా 94 లక్షల రూపాయలు కేటాయించగా, 1987-88లో-దాదాపు 70 శాతం ఎక్కువగా 478 కోట్లా 50 లక్షల రూపాయలకు పెంచుతున్నాం. దీని వల్ల వెంటనే-39 వేల 795 హెక్టేర్ల భూమికి సేద్యపు నీటి సౌకర్యాలు కల్పించగల అవకాశాలు ఏర్పడతాయి. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సేద్యపునీటి వనర్ల అభివృద్ధిసంస్థ; భూగర్భ జలశాఖలతో సహా - చిన్న తరహా సేద్యపు నీటి పథకాలకు 22 కోట్లా 55 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. ఇంతే కాకుండా మురుగునీటి పారుదల, వరద నివారణ పథకాలకు 5 కోట్ల రూపాయలు ఆయకట్టు ప్రాంత అభివృద్ధికి - 6 కోట్ల రూపాయలు కేటాయిస్తున్నాం. వీటితో కలిపి - సేద్యపు నీటి రంగానికి మొత్తం కేటాయింపు - 512 కోట్లా 50 లక్షల రూపాయలవుతుంది.

తెలుగుగంగ, శ్రీశైలం ఎడమగట్టు కాలువ, తుంగభద్ర ఎగువ కాలువ రెండవదశ, జూరాల ప్రాజెక్టులకు కేటాయింపులు తగినంతగా పెంచడంలో అనావృష్టి పీడిత ప్రాంతాలకు సేద్యపు నీటి సరఫరా, నీటిలో ఫ్లోరయిడ్ ఎక్కువగా వున్న గ్రామాలకు మంచినీటి సరఫరాలపట్ల ప్రభుత్వానికున్న శ్రద్ధ అవగతమౌతుంది, పెంచిన కేటాయింపు వల్ల ఈ పథకాల అమలు సత్వరమౌతుంది. 1988 జూన్ నాటికి విశాఖ ఉక్కు కర్మాగారానికి నీరు సరఫరా చెయ్యగలిగే విధంగా ఏలేరు రిజర్వాయరు ప్రాజెక్టు కేటాయింపు పెంచడం జరిగింది. జంటనగరాలకు మంచినీటి సరఫరా

మెరుగుపర్చటంతో పాటు—దిగువ ప్రాంతాలకు సేద్యపు నీటి సరఫరా స్థిరపర్చే ఉద్దేశ్యంతో సింగూరు ప్రాజెక్టు పూర్తి చెయ్యటానికి అధిక ప్రాధాన్య మిస్తున్నాం. ఈ ప్రాజెక్టు వల్ల ఇప్పటికే—1.8 టి.ఎం.సి. నీరు నిల్వ చెయ్యగల శక్తిని సాధించడం జరిగింది. 1987 నవంబరు నాటికి ఈ నిల్వ శక్తిని 3 టి.ఎం.సి. లకు పెంచాలని సంకల్పించడం జరిగింది

నాగార్జునసాగర్ ప్రాజెక్టు కాలువ చివరి భూములకు చెందిన సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలన్న కృతనిశ్చయం ప్రభుత్వానికుంది. ఈ లక్ష్యాన్ని దృష్టిలో వుంచుకొని—నాగార్జునసాగర్ ప్రాజెక్టు ప్రాంతంలో—లిఫ్టు ఇరిగేషన్ ద్వారానూ ఇతర విధాలా అనేక అనుబంధ పథకాలను చేపట్టడం జరిగింది. ఈ ప్రాజెక్టుకు కేటాయించిన మొత్తంతో—ఈ పథకాలు త్వరగా పూర్తిచేసి, కాలువ చివరి ప్రాంతాల్లో లక్ష ఎకరాలకు పైగా భూములకు స్థిరమైన నీటి సరఫరా ఏర్పాటుకు వీలు కలుగుతుంది. 1986 ఆగస్టులో మున్నెన్నడూ లేనంత తీవ్రంగా వచ్చిన వరదల వల్ల—వరదగట్లకూ, సేద్యపు నీరు, మురుగు నీటి పారుదల విధానాలకూ అపారమైన నష్టం కలిగింది. ఇంత నష్టం జరిగినప్పటికీ—గోదావరి డెల్టా అంతటికీ రెండో పంటకు సరిపడా నీరు విడుదల చెయ్యడానికి వీలుగా—అతి తక్కువ వ్యవధిలో ఈ విధానాలను పునరుద్ధరించటం జరిగింది. ధవళేశ్వరం ఆనకట్ట పాడయిన భాగాల పునర్నిర్మాణం ఇప్పటికే పూర్తయింది; ప్రవాహం దిగువన బరాజ్‌ని పటిష్టం చెయ్యడానికి గాను—130 సంవత్సరాల నాటి ఈ ఆనకట్ట నాలుగు శాఖలనూ దశలవారీగా పునర్నిర్మించే పని కొనసాగుతోంది. ఇందుకుగాను—సర్ ఆర్థర్ కాటన్ బరాజ్ ప్రాజెక్టుకు—1986-87 లో కంటే అధికంగా కేటాయింపు జరిగింది. కె.సి. కాలువ మొదట్లో సుంకేసుల వద్ద నున్న వందేళ్ళ నాటి ఆనకట్ట స్థానంలో కొత్త బరాజ్ నిర్మించాలని కూడా ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుత సంవత్సరంలో ఈ పని ప్రారంభానికవసరమైన కేటాయింపు జరిగింది.

శ్రీరామసాగర్ ప్రాజెక్టు; శ్రీశైలం కుడి కాలువ ప్రాజెక్టులకు ప్రపంచ బ్యాంకు నుంచి లభించవలసిన 271 మిలియన్ల అమెరికన్ డాలర్ల సహాయం—కొన్ని లాంఛనాలు పూర్తయిన తర్వాత—ఈ సంవత్సరం నుంచీ అందగలదని భావిస్తున్నాం. అనావృష్టి పీడిత ప్రాంతాలు; గిరిజన ప్రాంతాల్లో చిన్నతరహా సేద్యపు నీటి పథకాలకు యూరోపియన్ ఎకనమిక్ కమ్యూనిటి నుంచి లభించే దాదాపు 30 కోట్ల రూపాయల సహాయాన్ని వినియోగిస్తున్నాం. ఇదివరకే చేపట్టిన కొన్ని మధ్యతరహా సేద్యపునీటి ప్రాజెక్టుల నిర్మాణం సత్వరం చెయ్యడానికిగాను—నెదర్లాండ్ సహాయం కోరడం జరిగింది. నాగార్జునసాగర్; రాజోలి బండ మళ్ళింపు పథకం; మైలవరం; నిజాంసాగర్; కె. సి. కాలువల క్రింద ఎంపిక చేసిన కొన్ని బ్లాకుల్లో—జాతీయ నీటి నిర్వహణ కార్యక్రమాన్ని అమలు పర్చడానికిగాను—63 కోట్ల రూపాయల రుణ సహాయానికి సంబంధించి—12-5-1987 తేదీన ప్రపంచ బ్యాంకుతో ఒక ఒప్పందం జరిగింది.

వోట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్ ప్రసంగంలో నేను ప్రస్తావించినట్లుగా — రాష్ట్ర జల సంపత్తులలో భూగర్భ జలాలన్నిటిని వినియోగంలోకి తేవడానికి ఉద్దేశించిన మా ఉద్యమానికి ఈ ఏడాది శ్రీకారం చుడుతున్నాం. సేద్యపు నీటి రంగానికి ప్రాధాన్యం ఇవ్వటం వల్ల — గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగం తగ్గుతుంది; పేద కుటుంబాలతో సహా పనిచేసే చిన్న, సన్నకారు రైతులకూ, వ్యవసాయ కార్మికులకూ ప్రయోజనం కలుగుతుంది.

## విద్యుచ్ఛక్తి

ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి విషయంలో మిగులు రాష్ట్రమన్న ప్రతిష్టను నిలబెట్టి, ఆధునిక పారిశ్రామిక ప్రగతికి దోహదం చెయ్యాలన్న ఉద్దేశ్యంతో — విద్యుచ్ఛక్తి రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వటం జరిగింది. రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి రంగం స్థిరమైన రీతిలోనూ, సక్రమ పద్ధతిలోనూ అభివృద్ధి చెందే విధంగా — ఈ రంగం కేటాయింపు 1986–87 లో 180 కోట్ల 25 లక్షల రూపాయలుండగా, ప్రస్తుత సంవత్సరంలో అంతకు దాదాపు 50 శాతం ఎక్కువగా 265 కోట్ల 35 లక్షల రూపాయలు కేటాయించాలని సంకల్పించాం.

గత మూడు సంవత్సరాల్లో మున్నెన్నడూ లేనంత తీవ్రమైన అనావృష్టి వల్లా, ఇలాంటి క్లిష్టదశలో — రామగుండం వద్దనున్న జాతీయ థర్మల్ విద్యుత్కేంద్రం నుంచి విద్యుత్సరఫరా లభించక పోవటంవల్లా, ఈ ఏడాది పరిశ్రమలకు విద్యుచ్ఛక్తి కోత విధించవలసి వచ్చింది. అయితే ఆ వెంటనే — విద్యుత్సరఫరా కొంతమేరకు మెరుగుపడగానే కోత తగ్గించడం జరిగింది.

రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలి కేటాయింపు గత సంవత్సరం 170 కోట్ల రూపాయలు కాగా — ప్రస్తుత సంవత్సరంలో దీన్ని 250 కోట్లకు పెంచుతున్నాం. 1986–88 సంవత్సరాంతాని 3 వేల 3 6 మెగావాట్లున్న విద్యుదుత్పాదక స్థాపక శక్తి 1987 మార్చి మాసాంతానికి 3 వేల 595 మెగావాట్లకు పెరిగింది. ఇదే విధంగా విద్యుదుత్పాదన కూడా 11 వేల 139 మిలియను యూనిట్ల నుంచి 12 వేల 658 మిలియను యూనిట్లు — అంటే 13.6 శాతం పెరిగి ది. విజయవాడ థర్మల్ విద్యుత్కేంద్రం రెండవ దశకు చెందిన పని కొనసాగుతోంది; ఎప్పటికప్పుడు ఈ కార్యక్రమ ప్రగతిని సమీక్షించడం జరుగుతోంది. కడప జిల్లాలో — ముద్దనూరు థర్మల్ విద్యుత్కేంద్రంలో — 210 మెగావాట్ల శక్తి గల రెండు విభాగాలూ, విజయవాడ థర్మల్ విద్యుత్కేంద్ర లో మూడవ దశకు చెందిన 600 మెగావాట్ల శక్తి గల ఒక విభాగమూ నెలకొల్పడానికిగాను ప్రాజెక్టు నివేదికలు కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం సమర్పించటం జరిగింది. రాష్ట్రంలో ఇప్పటివరకూ — 90 శాతం అనగా — మొత్తం 24 వేల 690 గ్రామాలకూ, కుగ్రామాలకూ విద్యుచ్ఛక్తి సరఫరా చెయ్యడం జరిగింది. గత సంవత్సరం 94 వేల 808 పంపుసెట్లకు విద్యుచ్ఛక్తి కనెక్షన్లు లభించాయి. గ్రామాల్లోని 1,777 హరిజన వాడలకూ, వెనుకబడ్డ కులాలకు చెందిన 7 వేల 693 వ్యవసాయ పంపుసెట్లకూ కూడా

విద్యుత్సరఫరా లభించింది. షెడ్యూల్డు జాతులవారు నివసించే 742 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యం ఏర్పడింది. చిన్న పంచాయతీల్లో - మంచినీటి సరఫరా పథకాలకూ, వీధి దీపాలకూ విద్యుచ్ఛక్తి మండలి ఇప్పుడు ఉచితంగా విద్యుత్తు సరఫరా చేస్తోంది. చిన్న పరిశ్రమలకు సర్వీస్ లైన్ ఛార్జీలు లేవు

1987_88 సంవత్సరంలో పోచంపాడు వద్ద ఒక్కొక్కటి 9 మెగావాట్ల శక్తి గల రెండు విభాగాలు ప్రారంభమౌతాయి. 815 గ్రామాలకూ, 90 వేల నుంచి ఒక లక్ష పంపుసెట్లకూ విద్యుచ్ఛక్తి సరఫరా చెయ్యాలని సంకల్పించడం జరిగింది. ఈ రంగంలో షెడ్యూల్డు కులాల ప్రత్యేక ప్రణాళికకు ఈ ఏడాది 10 కోట్ల రూపాయలు కేటాయిస్తున్నాం. గ్రామాల్లో 1,550 హరిజన వాడలకూ, 5 వేల పంపుసెట్లకూ, 50 పారిశ్రామిక సర్వీసులకూ, 9 వేల 850 ఇతర సర్వీసులకూ విద్యుచ్ఛక్తి సరఫరా చెయ్యడానికి ఈ డబ్బు వినియోగించడం జరుగుతుంది. ఇదే విధంగా ఈ రంగంలోని గిరిజన ఉప ప్రణాళికకు_7 కోట్ల రూపాయలు కేటాయించి_దీనితో, 700 వందల గిరిజన గ్రామాలకూ, వారికి సంబంధించిన 2 వేల 500 సర్వీసులకు విద్యుచ్ఛక్తి సరఫరా చెయ్యాలని సంకల్పించాం.

రాష్ట్రంలో సంప్రదాయేతర ఇంధన వనరు కూడా అభివృద్ధి పర్చడం జరుగుతోంది. బయోగాస్ అభివృద్ధికుద్దేశించిన జాతీయ పథకం క్రింద —ఒక కుటుంబానికి అవసరమైన బయోగాస్ ప్లాంట్లు; ఉమ్మడి బయోగాస్ ప్లాంట్ల స్థాపన కొనసాగుతుంది. ఇదేవిధంగా మెరుగైన పొయ్యిలు సమకూర్చే జాతీయ కార్యక్రమం కూడా కొనసాగుతుంది. గాలి నుంచీ, సౌరశక్తి నుంచి ఇంధన ఉత్పత్తి కార్యక్రమాలు చేపట్టాలని కూడా సంకల్పించాం. ఇందుకోసం రాష్ట్ర ప్రణాళికలో 55 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. ఈ కార్యక్రమాల అమలుకు కేంద్ర సహాయాన్ని వినియోగించుకోవడం జరుగుతుంది.

## పరిశ్రమలు

ఉపాధి కల్పనకూ, ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికీ, ఆధునిక ఆర్థిక వ్యవస్థ నిర్మాణానికీ, విస్తరణకూ—తద్వారా రాష్ట్రాభివృద్ధి సాధనకూ పారిశ్రామికీకరణ ప్రధాన ఉపకరణం. పారిశ్రామికీకరణ వేగాన్ని శీఘ్రతరం చెయ్యటం కోసం—1987_88 లో పరిశ్రమలు, వాణిజ్య రంగం పెట్టుబడిని 56 కోట్లా 19 లక్షల రూపాయలకు పెంచడం జరిగింది. ఇందులో 30 కోట్లా 30 లక్షల రూపాయలు మధ్యతరహా, భారీ పరిశ్రమలకూ, [illegible]1 కోట్లా 28 లక్షల రూపాయలు గ్రామీణ, లఘు పరిశ్రమలకూ వినియోగించాలని సంకల్పించాం. గ్రామీణ, లఘు పరిశ్రమలకు కేటాయింపు పెంచడం జరిగింది. ఈ రంగాలలోని షెడ్యూల్డు కులాలు, గిరిజన ఉపప్రణాళికల పెట్టుబడి కూడా పెంచడం జరిగింది. షెడ్యూల్డు కులాలకు చెందిన పారిశ్రామిక వేత్తలకు—తగు సదుపాయాలు కల్పించడానికొక సమగ్ర పథకాన్ని రూపొందించడం జరిగింది. రాష్ట్రంలో పారిశ్రామిక వేత్తల అభివృద్ధి సంస్థనొకదాన్ని నెలకొల్పాలని కూడా

సంకల్పించడం జరిగింది. ఆధునిక పరిశ్రమల అభివృద్ధికవసరమైన వనరులు మన రాష్ట్రానికి సమృద్ధిగా వున్నాయి. పారిశ్రామిక పెట్టుబడులను ప్రోత్సహించడానికిగాను—ఆర్థిక సదుపాయాలూ, విద్యుచ్ఛక్తి, నీరు, భూమి వంటి మౌలిక సౌకర్యాలూ, క్రమబద్ధం చేసి, మెరుగుపర్చడం జరుగుతోంది. విశాఖపట్నంలోనూ, కృష్ణా, గోదావరి ప్రాంతాల్లోనూ — వాయు ఆధార పరిశ్రమలూ, పెట్రో రసాయన పరిశ్రమలూ నెలకొల్పడానికి సంబంధించి తగు సూచనలు చేసే నిమిత్తం ఒక సంఘాన్ని ఏర్పాటు చెయ్యడం జరిగింది. మౌలిక సదుపాయాలకు సంబంధించి—రాష్ట్ర అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేసిన సంఘం-రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి గురించి ఒక ప్రణాళికను సమర్పించింది; ఈ ప్రణాళిక ప్రభుత్వ పరిశీలనలో వుంది.

ఆంధ్రప్రదేశ్‌లో ప్లాస్టిక్ పరిశ్రమ కొత్తగా అభివృద్ధి చెందుతోంది. ప్లాస్టిక్ ఇంజనీరింగ్ పరికరాల కేంద్ర సంస్థ విస్తరణ కేంద్రాన్ని హైదరాబాద్‌లో నెలకొల్పాలన్న ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. ప్లాస్టిక్ పరిశ్రమను, ముఖ్యంగా ఇంజనీరింగ్ ప్లాస్టిక్స్‌ను అభివృద్ధి చెయ్యటానికి తోడ్పడగల ఈ కేంద్రానికి – రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు రెండూ కలసి సుమారు 3 కోట్ల రూపాయల పెట్టుబడి పెడుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు—విశాఖపట్నంలో ఎగుమతుల ప్రాసెసింగ్ మండలాన్ని ఏర్పాటు చెయ్యాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందనీ, ఇందుకవసరమైన స్థలాన్ని ఎంపిక చేసిందనీ తెలియపర్చడానికి నేను సంతోషిస్తున్నాను. ఈ మండలం ఏర్పాటు త్వరగా జరిగితే—రాష్ట్రంలోని ఎగుమతి ప్రాధాన్యంగల పరిశ్రమలకు మంచి తోడ్పాటు లభిస్తుంది.

ఈ రంగంలో—సంప్రదాయానుసారంగా వృత్తిని చేసుకుని జీవించేవారి ప్రయోజనాలను ఎన్నాళ్ళుగానో విస్మరించడం జరుగుతోంది. వీరిలో చాలమటుకు వెనకబడిన తరగతులవారు. ఇలాంటివారు, ఆర్థికంగా స్వతంత్రులై, స్వంతకాళ్ళపై నిలబడగలిగేట్టు చెయ్యాలన్న నిర్దిష్ట లక్ష్యంతో—ప్రభుత్వం ప్రప్రథమంగా ఒక ప్రధాన కార్యక్రమాన్ని చేపట్టింది. వీరి సంక్షేమానికవసరమైన కేటాయింపును తగినంతగా పెంచడం జరిగింది.

గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో చేనేత పరిశ్రమకున్న సాంఘిక, ఆర్థిక ప్రాధాన్యాన్ని, ఈ పరిశ్రమ ద్వారా లభించగల విస్తృత ఉపాధి అవకాశాలనూ దృష్టిలో వుంచుకుని—1987–88లో చేనేతరంగానికి 12 కోట్ల 20 లక్షల రూపాయలు కేటాయిస్తున్నాం. వర్క్‌షెడ్ సదుపాయాలు కూడా గల ఇళ్ళు నిర్మించే పథకం క్రింద ఇప్పటికే 3,718 చేనేతకారులకు సహాయం లభించింది; 1987–88లో మరో 2,500 మందికి ఈ సహాయం లభిస్తున్నది. ఆకుపచ్చ కార్డులున్న వారికి—ఒక జనతా చీర, ఒక జత జనతా పంచెలూ సరఫరా చేసే పథకాన్ని కొనసాగించాలని కూడా సంకల్పించాం. గత సంవత్సరం ఈ పథకంవల్ల 40 లక్షల మందికి ప్రయోజనం లభించగా, ఈ ఏడాది సుమారు 60 లక్షల మంది లాభం పొందగలరని భావిస్తున్నాం.

పట్టు పరిశ్రమ అభివృద్ధి విషయంలో ఆంధ్రప్రదేశ్‌కు దేశంలో ద్వితీయ స్థానం లభిస్తున్నది. రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో పట్టు పరిశ్రమవల్ల ప్రత్యక్షంగాగాని పరోక్షంగాగాని సుమారు 5 లక్షల మందికి ఉపాధి లభిస్తోంది. ఏడవ ప్రణాళిక ముగిసేనాటికి మరో లక్షా 25 వేల మందికి ఈ పరిశ్రమద్వారా ఉపాధి కల్పించాలని సంకల్పించడం జరిగింది. పట్టు పరిశ్రమాభివృద్ధి కార్యక్రమాలల్లో భాగంగా—షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతులవారిని దారిద్ర్యరేఖ ఎగువకు తీసుకురావడానికుద్దేశించిన ప్రత్యేక పథకాలనుకూడా చేపట్టడం జరిగింది. ఇప్పటివరకూ—ఈ పథకాల వల్ల ప్రయోజనం పొందిన షెడ్యూల్డు కులాలవారు 8,250 ఎకరాల్లోనూ, షెడ్యూల్డు జాతులవారు 1,054 ఎకరాల్లోనూ మల్బరీ తోటల పెంపకం చేపట్టారు.

ప్రత్యేక ఉపాధి పథకాల క్రింద 8 వేల మందికి ప్రయోజనం చేకూర్చాలన్న లక్ష్యంతో 1987—88 సంవత్సరానికి 3 కోట్లా 95 లక్షల రూపాయలు కేటాయించాలని సంకల్పించాం. అల్ప సంఖ్యాక వర్గాల ఆర్థిక పరిస్థితులు మెరుగుపర్చాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికనుగుణంగా — వాణిజ్యం; వ్యవసాయం; చిన్న పరిశ్రమలు; కుటీర పరిశ్రమల రంగాల్లో—అల్ప సంఖ్యాక వర్గాలకు ఆర్థికసహాయం చెయ్యడానికేర్పడిన—ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అల్ప సంఖ్యాక వర్గాల ఆర్థికసంస్థకు—లోగడ 80 లక్షల రూపాయలున్న కేటాయింపును 1987-88లో నూరు లక్షలకు పెంచుతున్నాం. వ్యవస్థాపరమైన పెట్టుబడులద్వారా ఈ సంస్థ ఈ కేటాయింపును పెంచుకుంటుంది. అల్ప సంఖ్యాక వర్గాల్లో బలహీన వర్గాలకు చెందినవారి ఆర్థికాభ్యుదయానికి భవిష్యత్తులో జరిగే కృషికి పటిష్టమైన పునాది వెయ్యడానికి వీలుగా—అల్ప సంఖ్యాక వర్గాల సాంఘిక, ఆర్థిక పరిస్థితులు; అభివృద్ధి కార్యక్రమాలకు చెందిన అధ్యయనం ఈ ఏడాది చేపట్టవలసివుంది; ఇందుకు అవసరమైన కేటాయింపు జరిగింది.

## ప్రభుత్వరంగ సంస్థలు

రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమంలో ప్రభుత్వరంగ సంస్థలు ప్రధాన పాత్ర వహిస్తాయన్న విషయం అందరూ గుర్తించినదే. ఆంధ్ర ప్రదేశ్‌లో రాష్ట్ర ప్రభుత్వ రంగంలోవున్న సంస్థలు పనిచేసే తీరులోనూ, లాభాల ఆర్జనలోనూ మొత్తం మీద గణనీయమైన అభివృద్ధిని సాధించాయని గౌరవనీయులయిన సభ్యులకు తెలియచెయ్యడానికి సంతసిస్తున్నాను. 1984-85లో ఈ సంస్థలన్నిటికీ కలిపి 47 కోట్ల రూపాయల నష్టంరాగా, 1985-86లో వీటికి 74 కోట్లా 44 లక్షల రూపాయల లాభం వచ్చింది. కొన్ని సంస్థలకు వచ్చిన నష్టాన్ని ఇతర సంస్థల లాభాల్లోంచి తీసివెయ్యగా ఇంత లాభం మిగిలింది. 1985-86లో ఈ సంస్థలన్నీ కలిసి 2,675 కోట్ల రూపాయల వ్యాపారాన్ని నిర్వహించాయి. కాలపరిమితి గల రుణాలపైనా, పనిచెయ్యటానికవసరమైన పెట్టుబడిపైనా, 171 కోట్లా 32 లక్షల రూపాయల వడ్డీ చెల్లించి తరుగుదల మొత్తాన్ని తీసివేసినప్పటికీ — ఇంతకుముందు చెప్పిన 74 కోట్లా 44 లక్షల

రూపాయల లాభం మిగిలింది. తరుగుదల మొత్తం కూడా కలిపితే ఈ లాభం 200 కోట్లకు పెరుగుతుంది. నష్టాలు వచ్చే సంస్థల సంఖ్య 24 నుంచి 17కి తగ్గింది.

1985-86లో ఈ సంస్థల పనిలో కనిపించిన మెరుగుదల 1986-87లో కూడా కొనసాగింది. జమా ఖర్చుల లెక్కలన్నీ తేలిన తర్వాత—1986-87లో కూడా ఈ సమస్థలన్నీ కలిసి 1985-86లో సాధించిన మేరకు లాభాలు ఆర్జించి ఉండగలవని ఆశిస్తున్నాం.

ప్రభుత్వ రంగ సంస్థల కృషిని మరింత మెరుగుపరచడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోంది. ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన—నిపుణులూ అధికారులూ సభ్యులుగా ఏర్పడిన ప్రభుత్వ సంస్థల నిర్వహణ మండలి—ఈ సంస్థల పనితీరును ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ వుంటుంది; నష్టాలు వచ్చే సంస్థల గురించి కూలంకషమైన పరిశీలనలు జరిపి, వాటి పునరావాసానికి పునర్నిర్మాణానికి అవసరమైన సూచనలు చేస్తూ వుంటుంది. ఎంపిక చేసిన కొన్ని సంస్థల్లో—ఇంటర్నల్ ఆడిటింగ్ పద్ధతినీ, కంప్యూటర్ల వాడకాన్నీ ప్రవేశపెట్టడం జరుగుతోంది. మానవ శక్తి సక్రమ వినియోగానికీ, సమర్థులైన వృత్తి నిపుణులను ఎంపిక చెయ్యటానికి వీలుగా—ప్రభుత్వ సంస్థల సిబ్బంది మండలి ఏర్పాటు చెయ్యాలని కూడా ప్రభుత్వం నిర్ణయించింది. వివిధ ప్రభుత్వ రంగ సంస్థల్లో—వాటి అవసరాలకూ కార్యకలాపాలకూ అనుగుణమైన నైపుణ్యాన్ని పెంపొందించడానికీ, సిబ్బందిని సమకూర్చడానికి ఇందుకవసరమైన అంచనాలు వెయ్యడానికీ ఈ సంస్థ తోడ్పడుతుంది. మానవ శక్తి మిగులు లేకుండా చూసి, అవసరమైన చోట్ల తిరిగి వినియోగించటానికీ కూడా ఈ సంస్థ కృషి చేస్తుంది. దీనితోపాటు—సిబ్బంది నిర్వహణ; రిక్రూట్‌మెంట్ విధానం; ఉద్యోగాల రొటేషన్; ప్రమోషన్ విధానం; శిక్షణ: మొదలైన వాటికి సంబంధించిన పథకాలనూ, ఉత్పాదనా ప్రాతిపదికగల పథకాలనూ కూడా రూపొందిస్తుంది. ప్రభుత్వ సంస్థల్లో సిబ్బంది అభివృద్ధి విషయాలతోపాటు, ఆ సంస్థల్లో మానవశక్తి ప్రణాళికలు రూపొందించటంలో రాష్ట్ర ప్రభుత్వ శాఖలకు, ఇతరులకూ తగు సూచనలు చెయ్యడానికి కూడా ఈ మండలి తోడ్పడుతుంది.

## సాంఘిక సంక్షేమం

షెడ్యూల్డు జాతులు; షెడ్యూల్డు కులాలు; వెనుకబడిన తరగతులు; మహిళలు; బాలల కోసం ఉద్దేశించిన సాంఘిక సంక్షేమ కార్యక్రమాల గురించి—వోట్ ఆన్ ఎకౌంట్ ప్రసంగంలో నేను వివరించాను. సేద్యపునీరు; విద్యుచ్ఛక్తి రంగాలతోపాటు—మూడు అధిక ప్రాధాన్యతా రంగాల్లో సాంఘిక సంక్షేమం కూడా వుంది. నేనింతకు ముందే ప్రస్తావించినట్లుగా—షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతులు, వెనుకబడిన తరగతులవారికి సంక్షేమమునకు కేటాయింపు 76 కోట్ల 77 లక్షల రూపాయల నుంచి 128 కోట్ల 65 లక్షల రూపాయలకు పెంచడం జరిగింది. ఈ కేటాయింపు; వివిధ శాఖల్లో, షెడ్యూల్డు

కులాల ప్రత్యేక అంశ ప్రణాళికకు; గిరిజన ప్రత్యేక ఉపప్రణాళికకు కేటాయింపులూ కలిసి—ఈ బలహీన వర్గాల సర్వతోముఖాభివృద్ధికి దోహదం చేస్తాయి.

నేను నా గత ప్రసంగంలో వివరించినవి కాక—ఈ రంగంలో చేపట్టనున్న కొన్ని ప్రధాన కార్యక్రమాల గురించి మాత్రమే సంగ్రహంగా తెలియపరుస్తాను. ఇవి:—ఉమ్మడి సేద్యపు నీటి బావుల తవ్వకానికి సంబంధించిన బృహత్ కార్యక్రమం; జోగినుల పునరావాస కార్యక్రమం; భూముల్లేని వ్యవసాయ కార్మికులకు పింఛన్లు; ఇప్పుడున్న హాస్టళ్ళ నిర్వహణతోపాటు కొత్త హాస్టళ్ళ ప్రారంభం; స్కాలర్ షిప్పులు; స్టయిఫండ్‌ల మంజూరు; పాఠ్య గ్రంథాలు; దుస్తుల సరఫరా; రెసిడెన్షియల్ పాఠశాలలు; పాలిటెక్నిక్‌లు; పారిశ్రామిక శిక్షణ సంస్థల స్థాపన; శిక్షణా కార్యక్రమాలు; కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం; కేటాయించిన మిగులు భూముల అభివృద్ధి; ఆర్థిక సహాయ కార్యక్రమాలకు మార్జిన్ మనీ ఏర్పాటు; బాల, బాలికలకు హాస్టల్ భవనాల నిర్మాణం; కళాశాల పాఠ్య గ్రంథాల సరఫరా మొదలైనవి.

షెడ్యూల్డు జాతుల సంక్షేమానికుద్దేశించిన ప్రధాన కార్యక్రమాలు :— స్కాలర్ షిప్పులు; హాస్టళ్ళ నిర్వహణ; కొత్త హాస్టళ్ళ ప్రారంభం; పాఠశాలలు; బాలికల హాస్టల్ భవనాల నిర్మాణం; పారిశ్రామిక శిక్షణ సంస్థల భవన నిర్మాణం; ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలు; ప్రాచీన జాతులుగా వర్గీకరించిన షెడ్యూల్డు జాతులు; యానాదుల పునరావాసం; గిరిజన సహకార సంస్థకు ఆర్థిక సహాయం మొదలైనవి.

వెనుకబడిన తరగతుల రంగానికి కూడా కేటాయింపు—20 కోట్ల 98 లక్షల రూపాయల నుంచి 34 కోట్ల 25 లక్షల రూపాయలకు పెంచడం జరిగింది. షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతుల మాదిరిగానే వీరి సంక్షేమానికుద్దేశించిన కార్యక్రమాల్లో కూడా—స్కాలర్ షిప్పులు; స్టయిఫండ్‌ల మంజూరు; హాస్టళ్ళ నిర్వహణ; కొత్త హాస్టళ్ళ ప్రారంభం; పాఠ్య గ్రంథాల సరఫరా; రెసిడెన్షియల్ పాఠశాలల నిర్వహణ; రెసిడెన్షియల్ పాఠశాలా భవనాల నిర్మాణం; సేద్యపు నీటి అభివృద్ధి; ఇతర ఆర్థికాభివృద్ధి పథకాలు; హాస్టల్ భవనాల నిర్మాణం మొదలైనవి వున్నాయి.

బలహీన వర్గాల గృహ నిర్మాణ కార్యక్రమానికి ఇక ముందు కూడా అధిక ప్రాధాన్యం లభిస్తూనే వుంటుంది.

షెడ్యూల్డు కులాలు; షెడ్యూల్డు జాతులు; వెనకబడిన తరగతుల వారికి రిజర్వేషను కల్పించే కార్యక్రమాన్ని శీఘ్రతరం చెయ్యడానికి 1987–88 లో సంఘటిత కృషి జరుగుతుంది. ఉద్యోగాల్లో—ఈ వర్గాల వారికి చెందవలసి ఉన్న ఖాళీలు పూర్తి చేసి, సాధ్యమైనంత త్వరగా వీరి ప్రాతినిధ్యం పూర్తిగా వుండేట్లు చూడడానికి కూడా కృషి జరుగుతుంది.

ఈ రంగంలో మేము జరుపుతున్న కృషి, జరపదలచిన కృషి దేశానికి ఆదర్శప్రాయం కాగలదనటంలో సందేహం లేదు. అయితే—ఈ వర్గాల వెనుకబడినతనాన్ని, అశక్తతనూ పరిగణించినప్పుడు—చెయ్యవలసినదింకా చాలావుందనీ, షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు జాతులు, వెనుకబడిన తరగతుల సాంఘిక, ఆర్థిక లక్ష్యాలు నెరవేరేవరకూ అవిశ్రాంతంగా అకుంఠిత దీక్షతో మా కృషి కొనసాగించవలసివుందనీ మాకు తెలుసు.

## మహిళాభ్యుదయం-శిశు సంక్షేమం

మహిళా, శిశు సంక్షేమ కార్యక్రమాలకు తోడ్పాటు నిచ్చే ఉద్దేశ్యంతో—సచివాలయంలో, మహిళాభ్యుదయం; శిశు సంక్షేమశాఖను కొత్తగా ఏర్పాటు చెయ్యటం జరిగింది. మహిళా, శిశు సంక్షేమానికి, పురోగతికీ అవసరమైన కార్యక్రమాలూ విధానాలను రూపొందించి, వాటి అమలును పరిశీలించి, సమీక్షించే బాధ్యత ఈ నూతన శాఖకు అప్పగించడం జరిగింది.

మహిళలు, బాలల అభ్యుదయానికవసరమైన సమగ్ర సేవలన్నీ ఒకేచోట సమకూర్చేందుకు తెలుగు బాల మహిళా ప్రగతి ప్రాంగణం పథకాన్ని ఉద్దేశించడం జరిగింది. మహిళలకు శిక్షణ; ఉపాధి; ఉత్పత్తి సౌకర్యాలు కల్పించడానికి చేపట్టిన నూతన విధానమిది. విజయనగరం; పశ్చిమ గోదావరి; గుంటూరు; అనంతపురం; నిజామాబాదు; రంగారెడ్డి; ఆదిలాబాదు; చిత్తూరు జిల్లాల్లో నిర్మాణంలో వున్న ఎనిమిది ప్రాంగణాలు ఈ ఏడాది పూర్తవుతాయి. కరీంనగర్; కడప; తూర్పు గోదావరి; నల్గొండ; కృష్ణా; విశాఖపట్నం జిల్లాల్లో మరో ఆరు ప్రాంగణాల నిర్మాణం కూడా ఈ ఏడాది ప్రారంభమౌతుంది. మహిళలపై జరిగే అత్యాచారాలకు సంబంధించిన కేసులు విచారించడానికిగాను హైదరాబాదు నగరంలో ప్రత్యేక మహిళా న్యాయస్థానాన్ని మంజూరు చెయ్యటం జరిగింది. ఇది దేశంలో ప్రప్రథమ మహిళా న్యాయస్థానమని తెలియ పర్చడానికి నేను సంతోషిస్తున్నాను.

## తెలుగు గ్రామీణ మాగాణ సమారాధన

వ్యవసాయానికీ, ఇళ్ళ స్థలాలకూ కూడా ఖాళీగా వున్న ప్రభుత్వ భూముల పంపిణీ త్వరగా పూర్తిచెయ్యడానికిగాను—గత సంవత్సరం ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమ ఫలితంగా—28—2—1987 వరకూ, భూములేని పేదవారికి అరవైతొంబై ఐదు వేల 233 ఎకరాల భూమి పంచడం జరిగింది. ఇదే విధంగా—97,107 మందికి 5,121 ఎకరాల భూమి ఇళ్ళ స్థలాలుగా పంచడం జరిగింది. అభ్యంతరాలు లేని ఆక్రమణలో వున్న 2,509 ఎకరాల భూమిని ఆక్రమించుకున్న వారికే ఇళ్ళ స్థలాలుగా ఇవ్వడం జరిగింది. ఆక్రమణలో వున్న 5,987 ఎకరాల చెరువు భూములను ఒక సంవత్సరం కౌలుకివ్వడం జరిగింది.

తెలుగు గిరిజన మాగాణి సమారాధన పథకం క్రింద సర్వే చేసిన భూమి 45,744 ఎకరాలు కాగా, 1987 మార్చి నెలాఖరు వరకూ ఏజెన్సీ ప్రాంతాల్లో 34,886 ఎకరాల భూమి కేటాయించారు.

ఈ ఏడాది కూడా ఈ సత్వర కార్యక్రమం కొనసాగుతోంది; 1987 ఆగస్టు 15 తేదీకల్లా పని పూర్తి చెయ్యవలసిందిగా ఆదేశాలు జారీ అయినాయి. భూకమతాల గరిష్ఠ పరిమితి చట్టం కింద మిగులు భూమిగా ప్రకటించిన భూమిలో ఈ సంవత్సరం 10 వేల ఎకరాల పంపిణీ లక్ష్యాన్ని కూడా ప్రభుత్వం నిర్దేశించింది.

## ప్రజా పంపిణీ విధాన

పారిశ్రామిక కార్మికుల రాష్ట్ర సగటు వాడకందార్ల ధరల సూచి—1986 మార్చి; 1987 మార్చి మాసాల మధ్య 7.9 శాతం పెరుగుదలను సూచించింది. అయితే—రాష్ట్రంలోని గ్రామాల్లోనూ, పట్టణ ప్రాంతాల్లోనూ కూడా బీద ప్రజలకు కిలో బియ్యం రెండు రూపాయల కిస్తున్న అసమాన ప్రజా పంపిణీ విధానం—ధరల పెరుగుదలవల్ల బీదలకు కలిగే కష్టనష్టాలను తగినంతగా నివారించగలిగింది. 1987 మార్చితో ముగిసిన సంవత్సరంలో—చౌక ధరల దుకాణాల ద్వారా 21 లక్షల 90 వేల టన్నుల బియ్యం పంపిణీ జరిగింది. ప్రస్తుత సంవత్సరంలో ఈ పథకానికి 180 కోట్ల 40 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది.

## విద్య

ఈ ప్రణాళికలో విద్యకు—గత సంవత్సరం కేటాయింపు కంటే 26 శాతం ఎక్కువగా—84 కోట్ల 48 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. అందరికీ ప్రాథమిక విద్య, సెకండరీ స్థాయిలో విజ్ఞాన విద్యా బోధనను పటిష్టం చెయ్యటం, వ్యాయామ విద్య, వృత్తి విద్యాబోధన, సాంకేతిక శిక్షణ, దృశ్య శ్రవణ విద్యాబోధన మొదలైన వాటికి అధిక ప్రాధాన్యమివ్వటం జరిగింది. ప్రాథమిక తరగతులకు దృశ్య శ్రవణ సాధనాల ద్వారా విద్యాబోధన జరిపే ఒక అపూర్వ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. క్రమంగా ఈ పథకాన్ని రాష్ట్రంలోని అన్ని ప్రాథమిక పాఠశాలలకూ విస్తరించాలని సంకల్పించాం. ప్రస్తుత సంవత్సరంలో—రాష్ట్రంలోని ఆరు వందల ప్రాథమిక పాఠశాలల్లో వీడియో కాసెట్ల ద్వారా విద్యాబోధన జరుగుతుంది. ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు యూనిఫామ్ దుస్తులూ, పాఠ్యగ్రంథాలూ సరఫరా చెయ్యటానికి 8 కోట్ల రూపాయలు కేటాయించాం. గత సంవత్సరం ఒకటి, రెండు తరగతుల పిల్లలకు మాత్రమే దుస్తులూ, పుస్తకాలూ ఇవ్వగా—ఈ ఏడాది మూడవ తరగతి పిల్లలకు కూడా ఇవ్వాలని సంకల్పించాం. మొత్తం 24 లక్షల మంది బడి పిల్లలకు ఈ పథకాన్ని వర్తింప చెయ్యటం జరుగుతుంది. రాష్ట్రంలో ఎంపిక చేసిన కొన్ని మండలాల్లో—నూటికి నూరు శాతం అక్షరాస్యతను సాధించడానికిగాను ఒక ప్రయోగాత్మక పథకాన్ని చేపట్టడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం గత సంవత్సరం

రాష్ట్ర ప్రభుత్వ సహాయంతో-నాలుగు నవోదయ విద్యాలయాలు ప్రారంభించింది. ఈ ఏడాది మరో ఎనిమిది జిల్లాలో నవోదయ విద్యాలయాలు ప్రారంభిస్తున్నారు. నూతనంగా ఏర్పడిన ఉన్నత విద్యా పరిషత్తు—రాష్ట్రంలో ఉన్నత విద్యాభివృద్ధి కవసరమైన ప్రోత్సాహాన్నివ్వగలదని ఆశిస్తున్నాం.

## సాంకేతిక విద్య

ప్రస్తుత సంవత్సరంలో- సాంకేతిక విద్యకు ప్రణాళిక క్రింద 5 కోట్ల 16 లక్షల రూపాయలు కేటాయిస్తున్నాం. ఆధునిక పారిశ్రామికాభివృద్ధికి-సాంకేతిక విద్యా విధానాన్ని పటిష్ట పర్చడం అవసరం. ఈ ఏడాది-ప్రకాశం; శ్రీకాకుళం, కరీంనగర్; నల్గొండ జిల్లాల్లో-మహిళలకు ప్రత్యేకంగా నాలుగు పాలిటెక్నిక్‌లూ, మదనపల్లిలోనూ, రాజమండ్రిలోనూ షెడ్యూల్డు కులాల విద్యార్థులకు ప్రత్యేకంగా రెండు రెసిడెన్షియల్ పాలిటెక్నిక్‌లూ ప్రారంభించాలని సంకల్పించాం. పశ్చిమ గోదావరి జిల్లాలో కూడా ఒక పాలిటెక్నిక్ ప్రారంభమౌతుంది. కరీంనగర్; తిరుపతి; అనంతపురం; నిజామాబాదు; విశాఖపట్నంల్లో వున్న ప్రభుత్వ పాలిటెక్నిక్ సంస్థల్లో కంప్యూటర్ కోర్సులూ, నెల్లూరు; విశాఖపట్నం; శ్రీకాకుళం; గుంటూరుల్లో వున్న పాలిటెక్నిక్ సంస్థల్లో కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ కోర్సులూ ఈ ఏడాది ప్రారంభించడం జరుగుతోంది.

సాంకేతిక అర్హతలుగల షెడ్యూల్డు కులాలు; షెడ్యూల్డు జాతులు; వెనకబడిన తరగతుల వారికి అధికంగా అందుబాటులోకి తెచ్చే ఉద్దేశ్యంతో 1986-87 లో ఉపాధి, శిక్షణ శాఖ ఏడు గ్రామీణ పారిశ్రామిక శిక్షణ సంస్థలు ప్రారంభించింది-దీనితో ఈ పారిశ్రామిక శిక్షణ సంస్థల సంఖ్య తొమ్మిదికి పెరిగింది.

## వైద్య, ఆరోగ్య సర్వీసులు

వైద్య, ఆరోగ్య సర్వీసులకు ప్రణాళికలో 38 కోట్ల 45 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. రాష్ట్రంలో వైద్య, ఆరోగ్య సర్వీసుల విషయంలో చేపట్టిన పునర్వ్యవస్థీకరణ కార్యక్రమాల గురించీ, ఈ రంగంలో నిర్ణయించుకున్న లక్ష్యాల గురించీ నా గత ప్రసంగంలో ప్రస్తావించాను. రాష్ట్రంలోని వివిధ యోగ, ప్రకృతి వైద్య సంస్థల కార్యకలాపాలను సమన్వయపర్చి, నిర్దేశించడానికీ, యోగ, ప్రకృతి వైద్య విద్యా విస్తరణ కార్యకలాపాలను సమైక్యపర్చడానికీగాను—1-5-1987 తేదీన ఆంధ్ర ప్రదేశ్ యోగాధ్యయన పరిషత్తు నెలకొల్పడం జరిగింది. ఈ రంగంలో-మన దేశానికి వారసత్వ సంపదగాగల విజ్ఞానాన్ని ఈ సంస్థ పెంపొందించగలదని రాష్ట్ర ప్రభుత్వం ఆశిస్తోంది. ఆంధ్రప్రదేశ్ వైద్య, ఆరోగ్య, గృహనిర్మాణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ స్థాపన-ఈ రంగంలో వ్యవస్థాపరంగా జరిగిన మరో వినూత్న పరిణామం. గ్రామీణ ప్రాంతాల్లోనూ, చిన్న చిన్న పట్టణాల్లోనూ-ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,

ఉప కేంద్ర భవనాలు; వైద్య సిబ్బందికీ, పారా మెడికల్ సిబ్బందికీ నివాస గృహాల నిర్మాణం చేపట్టడానికి ఈ సంస్థ ఏర్పాటు చెయ్యటం జరిగింది. ఇందు కోసం ఈ సంస్థ వ్యవస్థాపరమైన పెట్టుబడులను వినియోగించుకుంటుంది. 'హడ్కో' (HUDCO) సంస్థతో సంప్రదింపులు జరుగుతున్నాయి.

కొన్ని ప్రాంతాల్లో వచ్చే నిర్ణీత వ్యాధుల నిర్మూలనకు కాలపరిమితి గల కార్యక్రమాలు అమలుపర్చడం; వ్యవసాయ కార్మికులు; రిక్షాలు తొక్కేవారు; రాళ్ళు కొట్టేవారూ మొదలైన బలహీన వర్గాల వారికి సంక్రమించే వృత్తిపరమైన వ్యాధుల పరిశీలన, నియంత్రణ, నివారణ, చికిత్సలకు తగు చర్యలు తీసుకోవటంవల్ల ప్రజల్లో నిర్లక్ష్యం చేయబడ్డ వర్గాల వారికి—వైద్య, ఆరోగ్య సౌకర్యాలు సమకూర్చాలన్న లక్ష్యం కొంతమేరకు నెరవేరుతుంది.

## ప్రజా పరిషత్తులు—గ్రామీణాభివృద్ధి

పరిపాలనను ప్రజాస్వామికం చేసి, వికేంద్రీకరించాలన్న లక్ష్యానికి మా ప్రభుత్వం కట్టుబడి వుంది. పరిపాలనను ప్రజలకు చేరువుగా చేర్చి, అధికారాలను ప్రజల హస్తగతం చేయాలన్నదే మా ఆకాంక్ష. జిల్లా ప్రజా పరిషత్తులు; మండల ప్రజా పరిషత్తుల ఏర్పాటు మా ఈ విశ్వాసాన్ని రుజువు చేస్తుంది. ఈ సంస్థలకు తగు అధికారాలిచ్చి, చాలినన్ని వనరులు సమకూర్చి—నిజమైన గ్రామీణ పరివర్తనా సాధనాలుగా వాటిని రూపొందించాలని మేము నిర్ణయించుకున్నాం. ఈ లక్ష్య సాధనలో మొదటి చర్యగా—వీటికి ఆర్థిక వనరులు సమకూర్చడం కోసం—జిల్లా ప్రజా పరిషత్తులకు తల ఒక్కింటికి సంవత్సరానికి రెండు రూపాయల చొప్పునా, మండల ప్రజా పరిషత్తులకు తల ఒక్కింటికి అయిదు రూపాయల చొప్పునా గ్రాంట్లు ఇస్తున్నాం.

ప్రతి జిల్లాలోనూ నమూనాగా ఒక మండలాన్ని ఎంపిక చేసి; గ్రామాభివృద్ధి అధికారులు; గ్రామ పంచాయతీల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు, గ్రామ సహాయకులు మొదలైన సిబ్బందిని ఒక చోట చేర్చి వీరు నిర్వర్తించవలసిన నూతన బాధ్యతల విషయంలో తగు శిక్షణ యిచ్చి—ఒక ఇన్‌ఛార్జి అధికారిని నియమించి,—గ్రామ స్థాయిలో—అభివృద్ధి క్రమబద్ధ కార్యకలాపాలను సమైక్యపరిచే ప్రయత్నాలు జరపాలని ప్రభుత్వం నిర్ణయించింది. నమూనా మండలాల్లో ఇందుకు సంబంధించిన ప్రయోగాత్మక పథకం అమలు జరుగుతోంది. ఆరు మాసాల పాటు ఈ ప్రయోగాత్మక పథక ఫలితాలు పరిశీలించిన అనంతరం—పరిస్థితిని సమీక్షించి, మిగతా మండలాలకు ఈ పథకాన్ని విస్తరించాలా లేదా అన్న నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

గ్రామీణాభివృద్ధి రంగంలో—సమీకృత గ్రామీణాభివృద్ధి కార్యక్రమం; అనావృష్టి పీడిత ప్రాంతాల సహాయ కార్యక్రమం; గ్రామీణ ప్రాంతాల్లో—భూములేని వారికుద్దేశించిన ఉపాధి హామీ కార్యక్రమం; వ్యవసాయోత్పత్తిని అధికం చెయ్యడానికి చిన్న, సన్నకారు రైతులకు సహాయమందించే కార్యక్రమం

వంటి ప్రసిద్ధ కార్యక్రమాలు కేంద్ర సహాయంతో అమలు జరుగుతున్నాయి. మండల రెవిన్యూ కార్యాలయాలు, మండల ప్రజాపరిషత్తు కార్యాలయాల భవనాల కోసం 10 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. గ్రామ పంచాయతీల ఎన్నికలతో ప్రజాస్వామిక పద్ధతిలో ఏర్పడ్డ స్థానిక సంస్థల పునర్నిర్మాణ కార్యక్రమం పూర్తవుతుంది. గ్రామ స్థాయిలో—అనువైన ప్రాథమిక పరిపాలనా విభాగ పరిమాణం గురించి ప్రభుత్వం పరిశీలన జరుపుతోంది. ప్రధానమైన ఈ విషయం గురించి ప్రజాభిప్రాయ సేకరణ జరుగుతుంది.

## పట్టణాభివృద్ధి

పట్టణాభివృద్ధి కార్యక్రమాలకు 30 కోట్ల 45 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. అనేక పట్టణాభివృద్ధి పథకాలకు ప్రపంచ బ్యాంకు సహాయాన్ని కోరాలని ప్రభుత్వం సంకల్పించింది. జంటనగరాల్లో మురుగునీటి పారుదల మెరుగు పర్చడానికి సంబంధించి 50 కోట్ల రూపాయలు ఖర్చు కాగల ఒక పథకాన్ని ప్రపంచ బ్యాంకు సహాయం కోసం ప్రతిపాదించడం జరిగింది. మంచినీటి సరఫరా, పారిశుధ్య కార్యక్రమాల సమగ్ర పథకంలో అంతర్భాగంగా ఈ పథకాన్ని చేపట్టడం జరుగుతుంది. మంచినీటి సరఫరా విషయం వచ్చినపుడు ఇందుకు సంబంధించిన ప్రస్తావన జరిగింది. ఎనిమిదవ ప్రణాళికాంతానికి ఆంధ్రప్రదేశ్‌లో వున్న ఏ భారతీయుడూ పాకీ పనివాడిగా ఉండిపోరాదన్న సంకల్పంతో—పారిశుధ్య పనివారి విముక్తి కోసం చేపట్టిన—సాంఘిక, నైతిక ప్రాధాన్యం గల 'విముక్తి' కార్యక్రమం ఉధృతంగా అమలు జరుగుతోంది. ఈ కార్యక్రమాన్ని మరింత సత్వరంగా అమలు పర్చడం కోసం—ప్రపంచ బ్యాంకు సహాయం కోరే నిమిత్తం కేంద్ర ప్రభుత్వానికొక పథకాన్ని సమర్పించడం జరిగింది. ఈ పథకానికి రెండు వందల కోట్ల రూపాయల పెట్టుబడి వుంటుంది. సుమారు 350 కోట్ల రూపాయలు ఖర్చు కాగల సమగ్ర పట్టణాభివృద్ధి పథకాన్ని కూడా ప్రపంచ బ్యాంకు సహాయం కోసం సమర్పించడం జరుగుతోంది. ఇందులో 200 కోట్ల రూపాయలు మంచినీటి సరఫరాకీ, రవాణా, పనికిరాని ఘన పదార్థాలకు సంబంధించిన కార్యక్రమాల కోసం 150 కోట్ల రూపాయలు వెచ్చించడం జరుగుతుంది. హైదరాబాదు నగరంతో సహా—19 పట్టణాల్లో ఈ పథకం అమలు జరుగుతుంది.

## ఉద్యోగుల సంక్షేమం

ప్రభుత్వం 1986 లో వేతన సవరణ సంఘం నివేదికను ఆమోదించి, రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు 1-7-1986 నుంచీ సవరించిన వేతనాలిస్తోంది. వేతన సవరణ సంఘం సిఫార్సులో చాలా వాటికి సంబంధించి ఉత్తర్వులు జారీ అయినాయి. వీటి అమలుకు ఒక పూర్తి సంవత్సరంలో సుమారు 155 కోట్ల రూపాయలు ఖర్చు కాగలదని భావిస్తున్నాం. ఇందుకవసరమైన కేటాయింపు జరిగింది.

కరువుభత్యం చెల్లింపు విషయంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్నే రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు కూడా వర్తింపజెయ్యాలని వేతన సవరణ కమిషనర్ సిఫార్సు చేశారు. పాత పద్ధతి ప్రకారం-1-4-1986 తేదీ నుంచీ 1-6-1986 తేదీ నుంచీ కరవుభత్యం ఇన్‌స్టాల్‌మెంట్లు మంజూరు చేయడం జరిగింది. కరువుభత్యం చెల్లింపుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన నూతన విధానం ప్రకారం-రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు కొత్త వేతన స్కేళ్ళలో 1-7-1986 నుంచీ, 1-1-1987 నుంచీ, కరువు భత్యం ఇన్‌స్టాల్‌మెంట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ అయినాయి. పింఛనుదార్లకు కూడా మూడు ఇన్‌స్టాల్‌మెంట్లు విడుదల చెయ్యటం జరిగింది.

## బడ్జెటు స్వరూపం

బడ్జెట్ ; ఎకౌంటింగ్ వర్గీకరణలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మార్పులకు అనుగుణంగానే నేను సమర్పించిన వోట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్ రూపొందించిన విషయం ఇక్కడ గుర్తు చెయ్యవలసివుంది. ఈ విధంగా చెయ్యటంవల్ల ఎకౌంటింగ్‌కీ, ప్రణాళికా వర్గీకరణలకూ మధ్య సన్నిహిత సంబంధాలు ఏర్పడ్డాయి. ఈ పర్యాయం కూడా బడ్జెట్ స్వరూపంలో నేను కొన్ని మార్పులు చేశాను. అన్ని శాఖలకూ కలిపి-ప్రణాళిక, ప్రణాళికేతర ఖర్చులకు రెండు పెద్ద సంపుటాలు సమర్పించేబదులు-ప్రణాళిక, ప్రణాళికేతర ఖర్చులు రెంటికీ కలిపి-సచివాలయంలోని ప్రతి శాఖకూ-విడివిడిగా పద్దుల సంపుటాలు సమర్పిస్తున్నాం. అంచనాల సంఘం ఆమోదంతోనే ఈ విధంగా చెయ్యటం జరిగింది. ఈ బడ్జెట్‌లో-గిరిజన ఉప ప్రణాళికకు విడిగా పద్దు సమర్పిస్తున్న సంగతి కూడా సభ్యులు గుర్తించగలరు. ఈ మార్పులవల్ల బడ్జెట్ పత్రాలు మరింత సార్థకం కాగలవని ఆశిస్తున్నాను.

## 1985-86 ఎకౌంట్లు

1985-86 సంవత్సరంలో-79 కోట్ల 26 లక్షల రూపాయల లోటు వుండగలదని అంచనా వెయ్యగా-రెవిన్యూ ఖాతాలో లెక్కల ఇట్టి 7 కోట్ల 81 లక్షల రూపాయల లోటు మాత్రం తేలింది. ఈ సంవత్సరం 104 కోట్ల 41 లక్షల రూపాయల ప్లస్ ఖ్యాలెన్సుతో ముగిసింది. 1985 జనవరి 28 నాటి ఓవర్ డ్రాఫ్టు తీర్చడం కోసం కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన మధ్య కాలిక రుణసహాయంవల్ల ప్రధానంగా ఈ మిగులు సాధ్యమైంది.

## 1986-87 సవరించిన అంచనాలు

1986-87 సంవత్సరంలో-మొదట్లో వేసిన అంచనాల ప్రకారం 15 కోట్ల 74 లక్షల రూపాయల లోటు వుండగలదని భావించగా-సవరించిన అంచనాల ప్రకారం 181 కోట్ల 5 లక్షల రూపాయల రెవిన్యూ లోటు కన్పిస్తోంది

ప్రణాళికా వ్యయం పెరగటం వరదలు, అనావృష్టి సహాయ కార్యక్రమాలకు సంబంధించి అనుకోని ఖర్చులు రావటం ఇందుకు ప్రధాన కారణాలు.

## 1987-88 బడ్జెట్ అంచనాలు

1987-88 సంవత్సరానికి 187 కోట్ల 21 లక్షల రూపాయలు రెవెన్యూ మిగులు వుండగలదని వోట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్‌లో అంచనా వెయ్యగా-ఇప్పుడు 12 కోట్ల 81 లక్షల రూపాయల రెవెన్యూ లోటు వుంది. ఉద్యోగులకు కరువుభత్యం పెంచటం; వరదలు, అనావృష్టి సహాయ కార్యక్రమాలకుగాను-1986-87 సంవత్సరంలో ముందుగానే నిధులు విడుదల చేసినందువల్ల-ఈ కార్యక్రమాల్లో మిగిలిపోయిన పనులకు 1987-88 సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసిన సహాయం తగ్గటం; గ్రామ పంచాయతీ ఎన్నికల ఖర్చు నిమిత్తం కొంత డబ్బు కేటాయించటం-ఈ లోటు రావటానికి ప్రధాన కారణాలు. ఉద్యోగులకు చెల్లించవలసిన కరువు భత్యం బాకీదారుల బకాయీలు పబ్లిక్ ఎకౌంట్‌లో ప్రత్యేక ఖాతాలో జమ చెయ్యాలని ఆదేశించటం వల్ల-కరువుభత్యం చెల్లింపు కోసం ఉద్దేశించిన మొత్తం కేటాయింపులో-పబ్లిక్ ఎకౌంట్‌కింద 58 కోట్ల రూపాయలు జమ తీసుకోవడం జరిగింది. ఈ జమా ఖర్చు లన్నిటివల్లా-1987-88 సంవత్సరంలో మొత్తంమీద 282 కోట్ల 73 లక్షల రూపాయల లోటు తేలుతుంది.

ఈ సంవత్సరం ప్రారంభంలోవున్న 25 కోట్ల రూపాయల ప్లస్ బ్యాలెన్స్ పోగా-1987-88 సంవత్సరం 237 కోట్ల 76 లక్షల రూపాయలు మైనస్ బ్యాలెన్స్‌తో ముగియ గలదని అంచనా.

అందుబాటులో వున్న వనరుల ఆధారంగానే అభివృద్ధి సాధ్యమౌతుంది. అందువల్ల-నానాటికీ పెరిగే ప్రజల అవసరాలూ, ఆకాంక్షలూ నెరవేరాలంటే అధికమైన ప్రణాళికా పెట్టుబడులూ వాటికోరకు వనరుల సమీకరణ; తప్పనిసరి అవుతాయి. వనరుల సమీకరణకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు గౌరవనీయులైన సభ్యులకు తెలుసు. ఈ చర్యలు తీసుకున్న అనంతరం కూడా, బడ్జెట్‌లో ఇంకా పూడ్చవలసిన లోటు వుంది.

ప్రణాళికేతర ఖర్చులు మరింత తగ్గించటం ద్వారానూ, సామర్థ్యాన్ని మెరుగుపర్చి, సాధ్యమైనంత ఎక్కువగా వసూళ్ళు రాబట్టడం ద్వారానూ, పునరారంభ విత్తవిధానాన్ని కొనసాగించడం ద్వారానూ ఈ లోటు భర్తీ చేయ్యాలని సంకల్పిస్తున్నాం. ముఖ్యమంత్రుల సమావేశం ఏకగ్రీవంగా తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా-కన్‌సైన్‌మెంట్ పన్ను విధించటానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం త్వరగా ఒక నిర్ణయం తీసుకోగలదని భావిస్తున్నాం. దీనివల్ల మన రాష్ట్రంలో కూడా-వనరులు మెరుగుపడతాయి.

ఆరోగ్యకరమైన ప్రజాస్వామిక, సామ్యవాద ప్రగతి సాధన కవసరమైన వ్యవస్థ ఏర్పాటుకు గాను, ఆర్థికాభ్యుదయం, సాంఘిక సమానత్వం అన్న పరస్పరాధార లక్ష్యాలను సమన్వయ పర్చి, సమ్మిళితం చెయ్యడానికుద్దేశించిన ఈ బడ్జెట్ సమర్పించడం నాకు సంతోషంగా వుంది. మన గ్రామీణ ప్రాంతాల్లోని కర్షక వర్గాలు; వ్యవసాయ కార్మికులు; వృత్తి పనివారు; మత్స్యకారులు; షెడ్యూల్డుకులాలు షెడ్యూల్డు జాతులు; వెనకబడిన తరగతులు; అల్పసంఖ్యాక వర్గాలు; మహిళలు; ప్రభుత్వం సముద్ధరించదలచిన ఇతర బీద.దళిత, బలహీనవర్గాల ప్రయోజనాలు పరిరక్షించటంలో ఈ ప్రణాళిక ఎంతగానో తోడ్పడగలదని ఆశిస్తున్నాను.ఈ బడ్జెట్‌ను సభవారి ఆమోదం కోసం సమర్పించటానికి సంతసిస్తున్నాను.

జై హింద్

మిస్టర్ స్పీకర్ :— సభను సోమవారం 1987, జులై 13వ తేది ఉదయం
25 p.m. 8–30 గంటలకు వాయిదా వేస్తున్నాను.

(సోమవారం, 1987, జులై 13వ తేదీ ఉదయం 8-30 గంటలకు తిరిగి సమావేశమగుటకు సభ వాయిదా పడింది.)